Regd. No. HNL 18.

12 పేజీలు 75 పైసలు

11-2-1983

ఇంద్రధనస్సు రంగుల్లో
వన్నెచిన్నెల వస్త్రాలున్నాయి
ఒకసారి విచ్చేయండి

VIMAL

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1
ఫోన్ : 5420

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 54 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 6

SUGUNA

సుగుణా
మోటార్లు, పంపుసెట్లు, మోనో
బ్లాకులు, పిస్టను పంపులు.
జెట్ పంపులు లభించును.
M/s మూర్తి ఇంజనీరింగ్ కం.,
మహాత్మాగాంధీరోడ్డు, నెల్లూరు-1
Phone: 5189 Res. 5152

ఉద్యోగుల నోరు కొట్టాడు ముఖ్యమంత్రి!

మా హైదరాబాదు ప్రతినిధి

ఏదో చేయాలి, రెప్పపాటులో అద్భుత ఫలితాలు చూపించాలి, అన్నా అనిపించు కోవాలనే ఆత్రంతో ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు అలజడి రేపేస్తున్నారు, 'అన్నే' అనిపించుకొంటున్నారు. ఐదేళ్ళ వ్యవధి వుంది; ఏమైనా చేయొచ్చు; ఎంతైనా చేయొచ్చు; కాని అధికారానికివచ్చి నెల రోజులు కాకముందే ఎందువల్లనో ఆయన దుడుకువడుతున్నారు; దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు; అసమర్థుడనిపించుకొంటున్నారు; అత్యంత వివాదాస్పదు లవుతున్నారు. ఇంత తక్కువ కాలంలో ఇంత ఎక్కువగా ఏపార్టీ ప్రభుత్వాన్ని గూర్చి, ఏ ముఖ్యమంత్రిని గూర్చి గుసగుసలు బయలుదేరలేదేమో ననిపిస్తుంది.

రామారావుగారి కార్యక్రమాలన్నీ రద్దులతోనే ప్రారంభమయ్యాయి. అన్నీ రద్దే! రద్దుకాకుండా ఏ కొత్త కార్యక్రమమూ ఇప్పటికి ప్రారంభం కాలేదు. రద్దుచేసినవి ఆర్థికభారమవుతున్నందువల్ల, ఆయన ముందునిలిచేసినా కాంగ్రెస్ వేసిన పథకాలన్నీ తీసి తిరగదోడడం ద్వారా ఆగ్రోశంతో, కక్షతో వ్యవహరిస్తున్నారనే అపోహలను, అపవాదులను గురి చేస్తున్నారు. ఆయన వ్యక్తిత్వం మంచిది కావచ్చు; ఆయనహృదయం నిర్మలం కావచ్చు; కాని ప్రజలుమాత్రం అపార్థంగా భావించలేకున్నారు.

ఎవ్వరైనా ఒక్కసారి తల్లక్రిందులు మార్పులుతేలేరు; అవిరళంగా శ్రమిస్తూ మనుకోవడం పొరపాటు. అటువంటి ప్రయత్నంకూడా వ్యతిరేక ఫలితాల నిస్తుంది. పార్టీలో రామారావు ఎదురు లేని నాయకుడు కావచ్చు; ఆయనమాట సుగ్రీవాజ్ఞగా చెలామణీ కావచ్చు; మొన్న పోలింగులో తనకు ఓటుచేసిన ప్రజలు రేపు కూడా తనవైపే వుంటారని, వారి పేరు మీదుగా ఏమైనా చేయవచ్చునని, తాను చేసే ప్రతిపనికి ప్రజల ఆమోదముద్ర వుంటుందని ముఖ్యమంత్రి అనుకోవడం పొరపాటవుతుంది. ఎన్టీఆర్ వర్గాలలో, మాటలలో ఆ ధోరణి, తీరూ ద్యోతక మవుతున్నా యనుకొంటే అనివార్యంగా వ్యాఖ్యానించవలసి వస్తున్నది. తేనెపట్టు గూడులో పాలనుంచితే ప్రజలంతా తిరిగి వుంటుందనే వాక్యాన్ని ఎవ్వరైనా విస్మరించకూడదు.

రామారావుగారి రద్దుకార్యక్రమంలో "శిరస్త్రాణం" ప్రభుత్వోద్యోగుల పదవీవిరమణ వయో పరిమితి మాలా 55 కు మార్చడం! ఇందులో తొందరపాటువుంది, పంతం వుంది, హృదయకాఠిన్యం వుంది. ఎవరి సలహాయోగానీ, ముఖ్యమంత్రి ఘోరంగా, దారుణంగా వ్యవహరించారు. తింటున్న విస్తరిని లాగివేసినట్లు అర్థరాత్రి చిమ్మ చీకటిలో ఇంటినుండి గెంటివేసినట్లు, నిజం పూనా వంకించినట్లు, గౌరవంగా బ్రతుకుతున్నవారిని హఠాత్తు - దిక్కుగాక్కను చేసినట్లు, వారినోట్లో మట్టిగొట్టినట్లు హృదయవిదారకంగావుంది ముఖ్యమంత్రి చర్య.

పదవీపరిమితిని 55 కు తగ్గించడం తప్పని ఎవ్వరూ అనరు. అనలేరు. అసలు 1979లో చెన్నారెడ్డిగారు ఆ పరిమితిని 58కి పెంచడమే తప్పు; నిస్సందేహంగా, ఘోరమైన తప్పు. దానివల్ల ఉద్యోగావకాశాలు, ప్రమోషన్ల అవకాశాలు మృగ్యమై నిరాశానిస్పృహలు అలముకున్నాయి. దాన్ని పూర్వస్థితికి తేవడం బాగానేవుంది; కాని అప్పుడుకాదు, ఇంత ఆకస్మాత్తుగా కాదు, ఇంత ఏమరపాటుతో కాదు, ఇంత మోటుగాకాదు. తాను ఈవిషయంలో అప్పుడే ఏదీ చేయబోవడంలేదని రామారావుగారు సెలవిచ్చి వారంకాలేదు; ఇంతలోగా ముందుగా చెప్పకుండా, చెయ్యకుండా ఇంటికిపొమ్మనడమంటేనే అలజడి అందో ళన కలిగింది.

ఈ విషయంలో హైదరాబాదులో తనను కలుసుకొన్న ఉద్యోగుల ప్రతినిధులకు ముఖ్యమంత్రి త్యాగాలు, సేవలు ఆదర్శాలు ప్రబోధించి, కళ్లనుండి బొట బొట నీళ్ళు కారుతుండగా, ఒక గంభీరోపన్యాసం చేశారట. "వర్ధిల్లాడు తిన్నమ్మ మొగుడు ఆకలి ఎరుగడ" నే సామెతలా వుంది రామారావుగారి ప్రబోధం! కోట్లకు పడగెత్తి, అన్నీ పూర్తిచేసుకొని, షష్టిపూర్తి అనంతరం ప్రజాసేవకు దిగిన రామారావు. తాను రోజుకు అక్షరాల ఒక రూపాయి ఆదాయాన్ని వదులుకొని ప్రజాసేవకు వచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా వుంటుంది. కడుపుకాలే ప్రభుత్వోద్యోగికి చేయదగిన ప్రబోధం కాదిది;

—కొరకు 7 వ పేజీలో

తిరుపతిలో ఈసారి గెలుపెవరిది?

జనవరిలో జరిగిన సాధారణ ఎన్నికలు దేశంలో ఎంత ఉత్సుకతను కల్గించాయో, ఫిబ్రవరిలో జరగబోయే నాలుగు ఉప ఎన్నికలు అంతకంటే ఎక్కువ ఆసక్తిని కల్గిస్తున్నాయి. అప్పుడు ఇందిరా కాంగ్రెస్ గతి ఏమిటి అనేది ఆసక్తికరమైన అంశమైతే; ఇప్పుడు తెలుగుదేశం పరిస్థితి ఏమిటి అనేది ఉత్కంఠను కల్గిస్తున్న విషయం. అప్పుడు కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయింది. ఇప్పుడు పీటిలో ఓడినా దానికి అవమానకరంగా అప్రతిష్ఠ కలిగే అంశమూ ఏమీలేదు. కాని నిన్న అంతటి ప్రజాభిమానంతో ప్రభంజనాన్ని సృష్టించి గెలిచిన తెలుగుదేశం, ఈ ఎన్నికల్లో గెలవకపోతే, అది తాత్కాలికపు పొంగని రుజువవుతుంది; దాని ప్రతిష్ఠ దెబ్బతినడం తప్పదు.

ఈ నాల్గింటిలో రెండు తెలుగుదేశం విజయోత్సాహంలో ఖాళీచేసిన స్థానాలు: ఒకటి కాంగ్రెస్ ముఖ్యమంత్రిని గెల్పించిన సీటు; నాల్గవది జనవరిలోకూడా ఎన్నిక జరగని నియోజకవర్గం. యాభై రోజుల్లో ప్రజాభిప్రాయంలో ఏదైనా మార్పు వుందా లేదా అనేదానికి ఈ నాలుగు నియోజకవర్గ ఫలితాలు నిదర్శనంగా దేనికి ప్రతిష్ఠాకరమైనదైతే; ఎమ్మిగనూరు కాంగ్రెస్‌కు పరీక్షాస్థానం. ఒకటి ప్రస్తుత ముఖ్యమంత్రి అత్యంత ఎక్కువ మెజారిటీతో ఘనవిజయం పొందింది; ఇంకొకటి అంతటి రాజకీయ తుప్పెనలో కూడా కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రిని గట్టెక్కించిన సీటు. రాగల రెండు మూడు వారాలు ప్రజలదృష్టి ముఖ్యంగా ఈ రెండు నియోజకవర్గాల మీద వుంటుంది.

తిరుపతి ఏమవుతుంది? తెలుగుదేశాన్నే అభిమానిస్తుందా? కాంగ్రెస్‌ను ఆదరిస్తుందా? ఎన్టీ రామారావు మీద మోజు అట్లనే వుందా, తరిగిందా? కాంగ్రెస్‌మీద ఆగ్రహం తగ్గిందా, మునుపటి వలెనే వుందా? ఈ ప్రశ్నలకు జవాబులకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఫలితాలను గూర్చి ఇప్పుడే ఊహించడం తొందరపాటేగాదు, తెలివితక్కువ తనం కూడా అవుతుంది. ఆనాటి వాతావరణాన్ని బట్టి కాంగ్రెస్ విషయంలో ప్రజాభిప్రాయం అనుకూలంగా మారిందో లేదో చెప్పలేముగాని, రామారావుమీద

—కొరకు 7 వ పేజీలో

ఓడినా మెకే మళ్లీ అభ్యర్థిత్వం!

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ హిమాయత్‌నగర్ నియోజకవర్గంలో మొన్న కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయింది. ఉపఎన్నికలో కాంగ్రెస్‌పార్టీ మళ్ళీ ఆమెకే నిర్ణయించింది. ఓడిపోయినవారిని వెలివేయాలని మొన్న అన్నారు; ఇంతలోనే మార్పు. కాంగ్రెస్ మాత్రాలు సమయానుకూలంగా, వ్యక్తిని బట్టి మారుతుంటాయి!

బి.జె.పి అభ్యర్థికూడా సీటీలో ఇంతకుముందు ఓడినవాడే; తెలుగుదేశంఅభ్యర్థి కొత్తవాడు. వివాదాస్పదుడు. హిమాయత్‌నగర్ నియోజకవర్గ ఓటర్లు ఈ సారైనా అదే పదవుమను అభిమానిస్తారో లేదో మరి!

వుండబోతాయి.

ఈ నాల్గింటిలోకూడా తిరుపతి తెలుగు

జమీన్ రైతు

దిన పత్రిక

ఈ రోజు వార్తలను
ఈ సాయంత్రమే చదవండి!

వార్తలలో తాజాదనం
కథనంలో ప్రత్యేకత
ఈ దినపత్రిక విశిష్టత

విడి పత్రిక పావలా

శాసనమండలి రద్దులో తుదినిర్ణయంపార్లమెంటుదే

శ్రీ వి. వి. రమణారెడ్డి
అడ్వకేటు

కొత్తగా ఆవిర్భవించిన తెలుగు రాష్ట్రంలో శాసనసభ రద్దు చేయడం, లేదా శాసనమండలిని ఏర్పాటు చేయడం వంటి విషయాలపై ఇటీవల కొన్ని ప్రశ్నలు ఉదయించాయి. ఈ విషయాలపై అనేకమంది అనేక రకాలుగా అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఈ విషయాలపై తుది నిర్ణయం ఎవరిది? రాష్ట్ర ప్రభుత్వమా? కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఆమోదించవలసిందేనా? ఇటువంటి అనేక సందేహాలు ఉదయించాయి.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, జమ్ము-కాశ్మీరు రాష్ట్రాలలో శాసనసభతో పాటు శాసనమండలి కూడా ఉన్నాయి. తక్కిన రాష్ట్రాలలో ఏకసభా పద్ధతి మాత్రమే ఉన్నాయి. మన రాష్ట్రంలో 1958 లో శాసనమండలి ఏర్పాటుచేయడం జరిగింది. ఆ తరువాత పశ్చిమబెంగాల్, రాజస్థాన్‌లలో శాసనమండలి 1969 లో రద్దుచేయబడింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ శాసనమండలి ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో తుదినిర్ణయం పార్లమెంటుదే అయినప్పటికీ ఆ తుదినిర్ణయం తీసుకోవడానికి ముందు రాష్ట్రప్రభుత్వం తమకోర్కెను కేంద్ర ప్రభుత్వానికి తెలుపాలి. అట్టి కోర్కెను బట్టి విధానసభ శాసనమండలి రద్దు చేయడం, లేదా మండలిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆ తరువాత

ప్రమాదకర ధోరణి

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్, మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఇందిరాకాంగ్రెస్ విజయం ఆ పార్టీకి ఆనందహేతువే. పరువుగా చెప్పుకోదగ్గ ప్రతిపక్షాల అధీనంలో వుండిన ఈ సంస్థలు ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి రావడం ప్రత్యేకమైనదేమీ అంతే కాదు; ఆంధ్ర, కర్ణాటక శాసనసభ ఎన్నికలలో పరాజయాన్ని పొందిన ఇందిరాకాంగ్రెస్‌కు ఢిల్లీ విజయాలు ఎంతో పురోగమనం కల్గిస్తాయి; దేశంలోని ఇందిరా కాంగ్రెస్ వాదులకు ఉత్సాహాన్ని నమ్మకాన్ని కల్గిస్తాయనడంలో సందేహం లేదు.

మెట్రోపాలిటన్ కౌన్సిల్ కాని, కార్పొరేషన్ కాని అంత ప్రధానమైన సంస్థలు కావు. కాని భారతరాజధానికి సంబంధించినవి కావడంవల్ల, ఇందిరా కాంగ్రెస్ పీఠం వున్నది కావడంవల్ల వాటికి ప్రాముఖ్యం ఏర్పడ్డది. అవి ముఖ్యమైన అధికారసంస్థలు కాదని, అందువల్ల వాటిలో విజయం అంత గంభీరమైనదేమీ కాదని ఇప్పుడు తేలికగా త్రోసివేయవచ్చు: "అవి పీఠంలో ఇందిరా కాంగ్రెస్ ఓడిపోయి, బి. జె. పి గెల్చివుంటే, ఇందిరా కాంగ్రెస్‌ను, ఇందిరాగాంధీని ఎంత గేలిచేసి వుండేవారో, ప్రతిపక్షాలవారు గోరంతను కొండంతలుచేసి ఎంతగా దుమ్ము ప్రచారం చేసివుండేవారో వూహించుకున్నవారు, ఇందిరాకాంగ్రెస్‌కు, ఇందిరాగాంధీ నాయకత్వానికి ఢిల్లీ విజయాల ప్రాముఖ్యత తేలికైనదని చెప్పలేకపోవచ్చును.

మొన్నటి ఆంధ్ర, కర్ణాటక ఫలితాలకు; నిన్నటి ఢిల్లీ ఫలితాలను గాని తోడుగా పరిశీలిస్తే ఒక ధోరణి స్పష్టంగా ద్యోతకమవుతుంది. ప్రజల మీద జనత, లోక్‌దళ్, నివరకు వుండిన కమ్యూనిస్టుపార్టీల ప్రభావం క్రమంగా క్షీణించిపోవడం కొట్టవచ్చినట్లు కనపడుతుంది. అంతేకాక భారతీయ జనతాపార్టీ కూడా తన పట్టును కోల్పోతున్న సూచనలు కనపడుతున్నాయి. దక్షిణాది ప్రాంతంలో బి. జె. పి., లోక్

జవాహర్ లైట్

దళ్ పార్టీలది ఎప్పుడు పెద్ద శక్తి కాదు. కాని ఉత్తరరాష్ట్రాలలో, ఢిల్లీ నగరంలో ఆ పార్టీల ప్రాబల్యం హెచ్చుగా వుండేది. అటువంటిది ఢిల్లీ ఎన్నికల్లో లోక్‌దళ్ పేరుకు మాత్రం మిగలగా, భారతీయ జనతా పార్టీ పలుకుబడి ప్రజలమీద తగ్గిపోయింది. కర్ణాటకలో అధికారానికి రాగలిగిన జనతాపార్టీ, మొన్న ఆంధ్రలో, నిన్న ఢిల్లీలో నామకూ ప్రాయంగా మిగిలింది. దీనికెట్లి ప్రజలు ఎటువంటి ప్రత్యామ్నాయం కోసం? జాతీయపార్టీ ఏదంటూ, ఆ ఇరుకు కష్టకాలంలో కనిపించే కమ్యూనిస్టు పార్టీలకూడా ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేకపోయాయి అనేది, బోరణి ఢిల్లీ ఎన్నికలలో స్పష్టంగా ప్రకటితమైంది. కర్ణాటకలో సైతం జనతాపార్టీ స్వంతంగా అధికారానికి రాలేదు; ముఖ్యంగా క్రాంతిరంగాతో కలిసినందువల్ల రాగలిగింది. క్రాంతిరంగ ప్రాంతీయపార్టీ. ఆంధ్రలో వరేవరి అఖండంగా తెలుగు దేశం అధికారానికి రాగలిగింది.

ఈ వాస్తవాలన్నీ ఒక్క దిశా ర్హాన్ని చూపుతున్నాయి. ప్రజాదృష్టి ప్రాంతీయతవాదానికి మరలింది. ఆ ప్రాంతీయపార్టీలతో కూడా చేరావుంది. పాతరాజకీయవాదులు కొత్తగా ప్రాంతీయపార్టీలు పెడితే, ప్రజలు దాన్ని పూర్తిగా అంగీకరించలేకున్నారు, అధికారం వారిహస్తగతం చేయలేకున్నారు; కర్ణాటకలో అదే జరిగింది. ఆంధ్రలో అట్లాగాదు; పార్టీ రాజారావు కొత్తవారు; అందువల్ల కట్టి దూసుకొని అయినకు అధికారాన్ని అప్పగించారు. తమ కోర్కెకు, తమ అందరికు వసైన ప్రాంతీయపార్టీ లేనిచోట, ఇందిరాకాంగ్రెస్‌నే ఆరిస్తున్నారు. ఈ విధంగా చూస్తే, అది వాస్తవమైన పరిస్థితులలోని ప్రజలు ఇందిరాకాంగ్రెస్‌ను అధికారమిస్తున్నాయి అని అనుకోవలసి వస్తున్నది.

అది ప్రమాదకరమైన ధోరణి. ప్రాంతీయతత్వంతో అవైక్యత తో దేశం ఛిన్నాభిన్నమై బలహీనమై విచ్ఛిన్నమైపోయే దారుణమైన ప్రమాదంవుంది. ఈ ప్రమాదాన్ని నిరోధించలేకే, దీనికి అడ్డుకట్ట వేయకుంటే వుపద్రవం తప్పదు. ఇందిరాగాంధీ మీద ద్వేషంతోనో, కాంగ్రెస్‌మీద కష్టంతోనో జాతీయపార్టీలనేవి ప్రాంతీయ మతతత్వ పార్టీలతో జత కూడా చేతులుకలపడం తమకు దేశానికికూడా ఎంత హానికరమో గ్రహించ లేని వారాల్లనే మున్ముందు పరిణామం అవనమైంది.

ఇదేనా వికలాంగులకు సాయం?

గతప్రభుత్వం వికలాంగులకు ఉద్ధరిస్తానని చెప్పినమాటలన్నీ నీటి మూటలయ్యాయి. వికలాంగుల సంవత్సరంలో వారి జీవనపరిస్థితులు బాగుపర్చడానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామన్నారు. కానీ అవన్నీ వికలాంగులదాకా రాకుండానే పోయాయి; వారిపేరు చెప్పుకొని ఎవరెవరో లాభపడ్డారు.

కృత్రిమ అవయవాలను ఇప్పిస్తామన్నారు. కాని అందులో మూడో వంతుకూడా వికలాంగులకు ముట్టలేదు. ప్రభుత్వ స్థలద్వారా యిచ్చిన కృత్రిమ

జనవాణి

అవయవాలలో నూటికి పదికూడా ఉపయోగపడడంలేదు. ఏదో సహాయం జరుగుతుందని ఆశించిన పేదవాళ్లకు కడకు నిరాశ మిగిలింది.

పైగా యిందులో వికలాంగుల పొట్టకొట్టి డబ్బు సంపాదించడం కూడా జరిగింది. రు 500 లు విలువగల కృత్రిమ అవయవాలకు రు 1200 లకు టికెట్టు తీసుకున్న పెద్దమనుషులు కూడా ఉన్నారు. శక్తిహీనులైన వికలాంగులు ఈ అన్యాయాన్ని ఎదిరించలేక, మౌనంగా వుండిపోవలసివచ్చింది.

ఎందరో వికలాంగులమని దొంగ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు తెచ్చుకుంటున్నారని వింటున్నాము. వికలాంగులకు రావలసిన ఉద్యోగావకాశాలను గారికి దక్కనివ్వకుండా చేస్తున్నారు. ఈ విషయమై కొత్తప్రభుత్వం విచారణ జరిపించాలి. వికలాంగులకు కేటాయించిన వుద్యోగాలు వారికే యివ్వేటట్లు చూడాలి. కృత్రిమ అవయవాల విషయంలో జరుగుతున్న గోల్మాల్ నుకూడా అరికట్టాలి. అవయవాలను కొనకుండా, డబ్బు ఇస్తే వారివారికి తగిన అవయవాలను వారు కొనుక్కుంటారు. అందువల్ల ఉద్యోగుల లోపాయికారీ లావాదేవీలకు అవకాశం వుండదు.

కాకుటూరు —ఎస్. ఎం. బాషా

ధాన్యం రవాణా అనుమతించండి!

రైతులకు గిట్టుబాటుధర రాకపోవడానికి ముఖ్యంగా మిల్లర్లు, ప్రభుత్వం కారణం. ఏ నాలాపనిపడినంతకాలం రైతులకు గిట్టుబాటుధర రావడం కల్ల. రైతు ధాన్యంపండించగలడేగానీ, దాన్ని బయటిమార్కెట్టుకుతీసుకుపోయి అమ్మకోలేడు అందుకు మిల్లర్లమీద ఆధారపడక తప్పదు. ప్రభుత్వం పర్మిట్‌పద్ధతి ప్రవేశపెట్టింది. అదే దానివల్ల దళారీలే బాగుపడుతున్నారుగానీ, రైతులుకాదు.

ధాన్యం బయటికి పోకపోతే మిల్లర్లు పెట్టిందే భిక్ష అవుతుంది. తమిళనాడులో ధాన్యంధర పుట్టి రు 2000 లకు పైగా వుంది. కాని ఆ ధర యిక్కడ రైతుకు రావడంలేదు. మార్కెట్లో బియ్యం ధర తగ్గలేదు, తవుడు, నూక ధర కూడా తగ్గలేదు. ఒక్క ధాన్యం ధర మాత్రం పెరగదు. బయటిమార్కెట్లో పోటీవుంటే మిల్లర్లు ధర పెంచుతారు; లేకపోతే రైతుకు నష్టమే.

రైతులే బయటమార్కెట్లో ధాన్యం అమ్ముకొనగలిగేవిధంగా కొత్త ప్రభుత్వం కల్పించాలి. అందే దొంగరవాణా

—కొరత 11 వ పేజీలో

మీ విమర్శ అనుచితం!

తెలుగుదేశంపార్టీమీద లేనిపోని విమర్శలు చేసి మీరు ప్రజలు గుడ్డి వ్యామోహంతో తెలుగుదేశంపార్టీకి ఓట్లువేశారని వ్రాశారు. అంటే కాంగ్రెసుకు ఓటువేస్తే బుద్ధిమంతులము, తెలుగుదేశానికివేస్తే గుడ్డివ్యామోహంతోను అనా మీ అర్థం?

మేము - మీరు

పాటరికున్నం ముఖ్యమైన విధానాలు ఆచరించడానికి ఒక మాజీన్యాయమూర్తిని ప్రభుత్వం నియమించింది. అటువంటి సంఘటనలు కాంగ్రెసు ప్రభుత్వంలో కూడా జరిగాయి. కానీ న్యాయమూర్తిని

—కొరత 8 వ పేజీలో

Sritex

SRI RAJYALAKSHMI KNITTING MILLS

BANIANS, UNDERWEARS & HOSIERY FANCIES

14-363-A, Gaddamvari St.
Near Trunk Road
NELLORE-524 001 (A. P.)



నెల్లూరు జిల్లాలో ప్రప్రథమంగా నిర్మించబడిన మా ఫ్యాక్టరీ

శ్రీ రాజ్యలక్ష్మి నిట్టింగ్ మిల్స్

నుండి నేరుగా సుపీరియర్ క్వాలిటీగల శ్రీటెక్స్

బనియన్లు, డ్రాయర్లు, లేడీస్ బ్రాసరీలు

వగైరా సరసమైనధరలకు లభించును. అనేక రంగులలోకూడా తయారు చేయబడుచున్నవి. నేరుగా మా ఫ్యాక్టరీ ఆఫీసుకో కలువగోరుచున్నాము.

ఒక్కసారి ప్రయత్నించి, SRITEX యొక్క ప్రత్యేకత, విలువ ఏమిటో మరియు ఏ ఒక్కటి SRITEX క్వాలిటీకి సరిరావని, తరకో పాటిరాదని గ్రహించి మీరేన్యాయ నిర్ణేతలు. ఖచ్చితంగా మీకు నచ్చే శ్రీటెక్స్ బనియన్లు, డ్రాయర్లు మాత్రమే అనేక, పొదుపుతో ఎక్కువకాలం మీకు వస్తాయి. అనుభవించి శ్రీటెక్స్‌మాత్రమే



హోల్‌సేల్‌గా, రీటైల్‌గాకూడా దొరకుతుంది.

మా "శ్రీటెక్స్" మేనెలవరకు మీకు ఇచ్చే ప్రత్యేక కానుక. ప్రతి రెండు డజన్ల బనియన్లకు ఒక బనియన్ "ఫ్రీ" గా పొందగలరు.

ఇంకా ఎన్నో ఆకర్షణీయమైన "డిస్కౌంట్స్" కూడా పొందగలరు. సూపర్ హైక్వాలిటీని అతి సరసమైన ధరలో స్వంతంచేసుకోగలరు.

నన్ను కలవండి — త్వరపడండి!



"ఎల్లవేళల శ్రీటెక్స్ ను ధరించి అందంగా కనపడండి

SRITEX పొదుపుకు మరోపేరు

CHOOSE QUALITY — BRING BEAUTY

మనుబోలు సినిమాథియేటర్ అమ్మబడును

గూడూరు తాలూకా మనుబోలులో వున్న

శ్రీ వెంకటరమణ ప్యాలెస్

సినిమాహాల్ అమ్మబడును.

వివరాలకు :
హాలులోనే విచారించండి.

పారిశ్రామిక ప్రగతిఅట - ఎక్కడుందది?

"The district has not made any headway in industrialization"

- ఈ పెడిడ వలుస మాటిమాటికాదు. పాశ్చాత్య ఘనతవహించిన మహారాష్ట్ర గారన్మెంటువారు 1977లో అన్నారని

ఐదేళ్లుగా చెప్తున్న భారీపరిశ్రమలు ఏవి? వ్యవసాయాధార పరిశ్రమలు ఎన్ని ఉన్నాయి? పారిశ్రామిక వాడలన్నవి ప్రహసనం కాదా?

దేశంమొదటి వరిలిన నెల్లూరుజిల్లా గజెటీ ర్కటంటే పారిశ్రాగ్రంధరాజములో మన జిల్లా పారిశ్రామిక ప్రగతినిగూర్చి వదరు విధంగా ముద్రించడం జరిగింది.

పది సంవత్సరాల యువతల మన జిల్లాలో 'ఇద గ్నోఈపరిశ్రమ నెలకొల్పా' మని సర్కారువార్ని గుండెమీద చేయ వేసుకొని చెప్పకండి! కోవూరు చక్కెర ఫ్యాక్టరీ నెలకొల్పలేదా అనవచ్చు. నిజమే. దాదాపు ఏడుకోట్లరూపాయలుపెట్టుబడితో సహకారరంగంలో నెలకొల్పిన ఈ చక్కెర ఫ్యాక్టరీ కోవూరు నెల్లూరు తాలూకాల రైతాంగానికి కల్పవృక్షం కావాలి కాని ఒక సంవత్సరం పనిచేస్తే రెండేళ్లు మూతపడుతుంది; ఏ సీజన్లో ఫ్యాక్టరీ పని చేస్తుందో, ఎంతవరకు పనిచేస్తుందో ఆ పరమాత్మునికైనా అర్థంకాదు. అదీ చక్కెరఫ్యాక్టరీ స్థితి.

ఐతే ఆ మాటకొస్తే జిల్లాలో సహకార రంగంలో ఉన్న ఏ ఫ్యాక్టరీ ఏ సంస్థ సక్రమంగా సాగుతూంది? స్పిన్నింగ్ మిలుంది అవధ్యాక మిత్రుడన్నట్లు అది స్పిన్నింగ్ మిల్లుకాదు స్వింతింగ్‌మిల్లు; సహకారమిల్లుకాదు, స్వాహాకారమిల్లు రాత్రింబవళ్ళు ఫ్యాక్టరీ నడుస్తూనే వుంటుంది; కాని ఎప్పుడు విన్నా నష్టం అంటారు.

సరే, స్పిన్నింగ్‌మిల్లు కథాకమామీషు మరొకసారి చెప్పుకుందామనుకోండి. ఇప్పుడు మనజిల్లాలో భారీపరిశ్రమలుంటూ సర్కారువారు మనకు ఆరబోతపై కుంరం మాపెడుతున్నారే- వాటి వంగతి కాస్త చూద్దాం.

వాటిగో అయిదో భారీపరిశ్రమలను గూర్చి పంవత్సరాల తరబడి పాడిందే పాటగా చెపూ వోరూరిస్తున్నారేకానీ, వాటిలో ఇంతవరకు ఒక్కటైనా పూర్తయి 'శ్రీరామ' అంటూ ఉత్పత్తి ప్రారంభించి పుణ్యం కట్టుకోలేదు. సర్కారు 'పేపరు మిల్లు, కార్బయిడ్‌ఫ్యాక్టరీ ఇదిగో పూర్తవుతున్నాయి, ఇదిగో పూర్తికాబో తున్నాయని అంటున్నారు; తక్కినవైతే అడిలేదు. దాదాపు ఐదుకోట్ల రూపాల పెట్టుబడితో, ఆం. ప్ర. పారిశ్రామికవృద్ధి మండలి సహకారంతో శ్రీ బొప్పిశెట్టి రెడ్డి నెల్లూరులో స్థాపిస్తున్న సర్కార్ పేపరుమిల్లు సంవత్సరానికి 10 వేల టన్నుల కాగితం ఉత్పత్తి చేస్తుందని చెప్తున్నారు. నెల్లూరుతాలూకా గుడిపల్లె పాడులో 45 ఎకరాల స్థలంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతూంది. ఇది పూర్తయితే దాదాపు రెండువందల మందికి ఉద్యోగావకాశాలు లభించగల వట. 1982 నాటికి ఫ్యాక్టరీ పూర్తి కాగలదని అన్నారు; 1983 కూడా వచ్చేసింది. మరిప్పటికి ఇది పూర్తయి ఉత్పత్తి ప్రారంభమౌతుందో తెలియదు.

'విక్టోరి' చేత్త శ్రీ ఓబులరెడ్డి తదితరులు స్థాపిస్తున్న కార్బయిడ్ ఫ్యాక్టరీకూడా దీనికే ప్రారంభం కావచ్చింది. దాదాపు ఐదుకోట్ల పెట్టుబడితో మొదలు కాబోయే ఈఫ్యాక్టరీ 200 మందికి ఉపాధికల్పిస్తుందట మనిపరిశ్రమ అంటున్నారు. పైగా విప్కో ఫ్యాక్టరీని అటు తడకోసం, ఇటు నెల్లూరులోనూ విజయవంతంగా నడవవచ్చునట. ఇది కూడా ఒక మంచిఫ్యాక్టరీగా రూపొంద గలదని ఆశిస్తున్నారు.

నిర్మాణంలోవున్న రెండు భారీపరిశ్రమలు ఇవి. ఇవికాక, కడలో వాలగు కోట్లతో స్థాపిస్తారని చెప్తున్న జ్యోతి ప్రకాశ్ స్పిన్నింగ్‌మిలు పోరేగకూడా కనబడదంటేను 12 500 కండెలతో నూలు ఉత్పత్తిచేసే ఈమిల్లులో 600 మందికి ఉపాధి లభిస్తుందన్నారు; మద్రాసు మనుకొండకు రాము వాతనే పారిశ్రామిక వేత్త రైవెపు నగరానిక్కి కిలుకున్నారు. కానీ యిది ఇంకా ఉనికిలోకి రాలేదు. ఎప్పటికి వస్తుందో కనబడదంటేదు.

ఆంధ్ర పారిశ్రామికాభివృద్ధి మండలి సహకారంతో, నాయుడుకోట రూపాలీలు పెట్టుబడితో, శ్రీ పొన్నలూరు సీతారామ రెడ్డి తదితరులు నెలకొల్పదలచిన పెన్నకెమికల్ ఫ్యాక్టరీ యింకాదాని బీజ ప్రాయంగానే వుంది. నెల్లూరుతాలూకా గుడిపల్లెపాడులో ఈ

-కొరవ 8 వ పేజీ

కవులది ప్రభుభక్తి అనడం కవి కులాన్నే అవమానించడం!

జమీందారుల (నవంబరు 20) లో నా గురించి 'యథార్థవాది' గారు వ్రాసిన విమర్శను చూసి నేను ఆశ్చర్యపడ్డాను. ఆశ్చర్యం విమర్శను గురించి కాదు. ఆ రచనకాని, ఆ ముందు ముద్రించబడిన కాని మీకు నాకు హైదరాబాద్‌లో ఎక్కడా కలిపించకపోవడం గురించి.

కొన్నిటిలో నేను చేసింది ప్రసంగం కాదు కొన్ని సూచనలుమాత్రమే. అదైనా మీరిచ్చినట్టు పూర్తిగా ఏపత్రికలోనూ రాలేదు.

పతకలోపాలను బలైపోయిన తెలుగు కవిగులాం యానీస్ ఏ ఖల్లో వంద బద్దాడో ఆ ఇంటిని, ఆ పరిసర ప్రాంతాన్ని సంస్మరణ స్మారకంగా అక్కడ "యానీస్ తెలుగుభారతి" అనేపేర ఒక స్మారకమందిరాన్ని నిర్మించాలని, అది పాతబస్తీలో సాంస్కృతిక సమైక్యకేంద్రం కాగలదని, హైదరాబాద్ నగరాన్ని పీడిస్తున్న మతకలహాలన్నిటికి అది విరుగుడు కాగలదని నేను సూచించాను. ఇది ఎంతటి విలువైన సూచనో ఎవరైనా గుర్తించారా? యానీస్ స్మారక భవనమేకాదు, మొత్తం దేశ కాంతిభద్రతలకు సులభమార్గమే నా "యానీస్ తెలుగుభారతి" సూచనలో వుంది.

తెలుగునాడునుగురించి కొన్ని పత్రికలలో వివరంగానేవచ్చింది. కేవిక్కడ నేను రెండవపక్షమే అయితే, "ప్రదేశ్" అనేది తెలుగుమాటకాదనీ ఇది సంస్కృతానికి మించిందనీ "నాడు" అనేది తెలుగునేలకాని వివిధప్రాంతాలకు చిరకాలంగా వస్తున్న పేరనీ మీరు గుర్తిస్తే

యథార్థవాదికి బోయిభీమన్న జవాబు


చాలు. అదిలాబాద్ ప్రాంతపు పల్లెని వాడుమొదలు అవంతపురం ప్రాంతపు రేనాడుమొదలు, శ్రీకాకుళం ప్రాంతపు కళింగనాడుమొదలు-ఈవిధంగా త్రిలింగ దేశం యావత్తూ పాలిక ముక్కలైనాడు ఇంగా విభజించబడి, వివిధరాజులచేత పాలించబడినట్లు కొనసాగుతున్నాయి ఈ నాడులన్నీకలిసిన "తెలుగునాడు" అని మార్పడంవల్ల కలిగే మానసిక పరివర్తన మొత్తం దేశసమైక్యానికి ఎంతగొప్పగా తోడ్పడుతుందో ఆలోచించండి.

అర్థికాభివృద్ధికంటె హృదయ పరివర్తన ముఖ్యం.

కావున పరిషత్తు రద్దును గురించి అదే వంచికలో మీరు ప్రకటించిన శ్రీ సుబ్బారాయుడి అభిప్రాయంతో (మేము-మీరు జనవరి 28) నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇప్పుడున్న రూపంలో కొన్నిట్ని ఇట్టే అవగాహనం లేదు. అభిప్రాయాలు ఏమీ లేదు మేధావులేస్తాయని. నిష్పక్షపాతంగా చర్చలజరిగి ప్రభుత్వకార్యాలను కొత్తపద్ధతిలోను ప్రజా దృష్టితో పరిశీలించి తగు పంపాదించడం మే పత్తు నిర్మాణంలోని ప్రధ్యేయం. ఈ నాడు జరుగుతున్న పార్టీల పక్షపాత వాదోపవాదాలు, అత్మస్తుతి పరనిందా దుష్టచర్యలు, ఎకరికొకరిపాళ్ళు మూసుకొని మాటలైనాసరే తోసిపేయడం, హెంతపార్టీలాళ్ళు వర్యంలు దుష్టమైనదైనాసరే సమర్థించడం, ఇందుకు దివ్యలు జారీ చేయడం-నేటి ఈపద్ధతులంతా కొన్నిట్ ఉదేశానికి పూర్తివ్యతిరేకం. తలపండిన పెద్దలతో జ్ఞానవృద్ధులతో, విభిన్నహితవ్యకారులతో రంగాలలో అనుభవజ్ఞులయిన నిష్పాక్షిక పరిణత బిరాలు మన ప్రజలతో కేంద్రీకరించిన పరిషత్తు

-కొరవ 10 వ పేజీ





ప్రధమ వర్ధంతి

మా అల్లుడు

డి. సి. హరినాథ్

(నాయుడుపేట)

పరమపదించి 10-2-83 తేదికి సంవత్సరం గడచింది. ప్రధమ వర్ధంతి సందర్భంలో మా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వెలంపల్లి కృష్ణయ్య

నెల్లూరు

మరియు కుటుంబసభ్యులు



● సంస్మరణ

అమరజీవి బెజవాడ శ్రీనివాసరావు

జననము 7-2-1969 నిర్యాణము 16-2-1982

నీవు నిలువచేసిన రు. 2000 లు నీ ఆరోగ్యానికి ఉపయోగపడకపోయినప్పటికీ ఆ ధనమును బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ వడ్డీని నీవు చదివిన కావలి వి. బి. హెచ్. స్కూలులో ప్రతిసంవత్సరము ప్రథమునిగా ఉత్తీర్ణులయ్యే అర్హులు పేదవిద్యార్థులకు నీ పేరుతో స్కాలర్‌షిప్పులిచ్చువట్లు ఏర్పాట్లు చేసినాము.

నీవు మమ్మువిడనాడి సంవత్సరకాలం గడిచినా మాలో ఒకరుగా ఉన్నట్లే భావిస్తూ నీ ఆత్మకు శాంతి కల్గింప భగవంతుని వేడుతున్నాము.

నీ కుటుంబ సభ్యులు	మీ అమ్మమ్మ కుటుంబ సభ్యులు	మీ మామయ్య కుటుంబ సభ్యులు
మీ తాతయ్య బెజవాడ వెంకయ్య	మీ అమ్మమ్మ కిదిరం రామనరసమ్మ	మీ మామయ్య అకోహారి కృష్ణమూర్తి
,, నాయనమ్మ ,, రమణమ్మ	,, మేనమామ ,, బలరాం	,, అక్క ,, జయప్రద
,, తండ్రి ,, వరప్రసాదరావు	,, పెద్దమ్మ కమలకుమారి	,, మరదలు ,, రజని
,, తల్లి ,, భాగ్యలక్ష్మి	,, ,, రామసత్యవతి	,, ,, - ,, వాణి
,, చిన్నాన్న ,, నాగేశ్వరరావు	,, చిన్నమ్మ-విజయలక్ష్మి	,, ,, - ,, సుశీల
,, ,, పాండురాజా	,, ,, -పద్మ	
,, చెల్లెలు ,, సుజాత		

జి. ప. అవిశ్వాసం-ఇక ముహూర్తం పెట్టడమే ఆలస్యం!

ఛైర్మెన్ మీద అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇవ్వబడిన మొట్టమొదటి జిల్లా పరిషత్తు రాష్ట్రంలో నెల్లూరే అయింది. 23 మంది సభ్యుల సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మానాన్ని 9 తేది సాయంత్రం 'హిమశేఖరవరుడు' శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి ప్రభృతులు కలెక్టరుకు అందజేశారు. ఆ సమయంలో వెళ్లిన విల్లుగా వదిలేటట్లు బొట్టు ప్రేలాయి కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వైపునుంచి వినవచ్చాయి. ఈ నోటీసుతో సంబంధం వుందో లేదో మరి!

అవిశ్వాస తీర్మానానికి పదిహేను రోజుల ముందు నోటీసు ఇవ్వాలట: దాని గూర్చి చర్చించడానికి నెలరోజుల లోగా సమావేశం పిలవడాలట. ఇది చట్టబంధన 20 తేది లోగా ఎటూ సమావేశం ఏర్పాటు చేయాలనుకున్నారు: బహుశా ఒకే సారి అవిశ్వాస తీర్మాన సమావేశమే జరుగుతుందేమో!

నోటీసు మీద 23 మంది సంతకాలు చేశారు. అందులో 11 మంది ఎం. ఎల్. ఏ. లు; తొమ్మిది మంది సమితి అధ్యక్షులు; ముగ్గురు కో ఆప్టెడ్ సభ్యులు-మొత్తం 23. సంతకాలు చేసిన వారి పేర్లివి-

శాసన సభ్యులు: పత్తి ప్రకాశం (సూళ్ళూరుపేట), జోగి మస్తానయ్య (గూడూరు), నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (వెంకటగిరి), ఎం ఆదినారాయణరెడ్డి (రాపూరు), వెన్నారెడ్డి పెంచలరెడ్డి (సర్వేపల్లి), ఆనం రామనారాయణరెడ్డి (నెల్లూరు), నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు), బెజవాడ పాపిరెడ్డి (అల్లూరు) పి. వెంగళరావు (కావలి), ఎం వెంకయ్య నాయుడు (ఉదయగిరి), ఆనం వెంకట రెడ్డి (ఆత్మకూరు)

సంతకాలు చేసిన సమితి అధ్యక్షులు: బేనాటి మస్తానరెడ్డి (సూళ్ళూరుపేట), ఎం. రాఘవరెడ్డి (నాయుడుపేట) ఎల్లసిరి

ఇద్దరైముగ్గురు చేవ్రాళ్లు చేశారు!
ఇక ఓ రేపల్లి రాజీనామా చేయడమే గౌరవప్రదం!
కాబోయే ఛైర్మెన్ బాలచెన్నయ్య
వైస్ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి

శ్రీనివాసులురెడ్డి (గూడూరు), డాక్టర్ బాలచెన్నయ్య (వెంకటాచలం), ఆనం భక్తవత్సలరెడ్డి (ఇందుకూరుపేట), లక్ష్మయ్యనాయుడు (పొదలకూరు) ఎల్లసిరి మోహనరావు (కోవూరు), గంగవరపు తిరుపతినాయుడు (ఆత్మకూరు), కొమ్మం గిరి రామానాయుడు (వింజమూరు)

సంతకాలు చేసిన కో ఆప్టెడ్ సభ్యులు: శ్రీమతి రొక్క ఈశ్వరమ్మ, మగుంట వెంకటసుబ్బయ్య (లోగోలు)

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి సమితి అధ్యక్షుడు, ఎం ఎల్ ఏ. అయినందువల్ల ఒక స్థానం తగ్గుతుంది. అట్లనే తెనాలి తేరం ఎం. పి. శ్రీ పుచ్చలపల్లి పెంచలయ్య ఇంకా ప్రమాణస్వీకారం చేయలేదు, టి.ఎన్ మద్ద కోటకొరియ. ఎం.ఎల్.సి వై. సి. రంగారెడ్డిగారు కూడా జిల్లా పరిషత్తు కో ఆప్టెడ్ అధ్యక్షులు ఎవరినీ కూడా తెలుగుదేశం లోకే.

ఇక సంతకం పెట్టని సమితి అధ్యక్షులు: అల్లం ఈశ్వరయ్య, (వెంకటగిరి), ఏ. రాజశేఖరరెడ్డి (రాపూరు), సామంతు సుబ్బారెడ్డి (బుచ్చి), ఎం. వి. నారాయణరెడ్డి (ఉదయగిరి), వేమిరెడ్డి అయ్యపరెడ్డి (కావలి).

అవిశ్వాసతీర్మానానికి ముందే ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్ అభ్యర్థులను నిర్ణయించుకున్నారట. ఛైర్మెన్‌గా వెంకటాచలం సమితి ప్రెసిడెంటు డాక్టర్ బాలచెన్నయ్య అభ్యర్థిత్వానికి నల్లపరెడ్డివర్గం ఎక్కువగా సాన్నిహిత్యం తెలుపుతున్నట్లుంది. ఛైర్మెన్ పదవి ఆనం వర్గానికి పోయింది కాబట్టి వైస్‌ఛైర్మెన్ పదవిని నల్లపరెడ్డివర్గం అడిగేసుకున్నారట: వారి అభ్యర్థి గూడూరు సమితి ప్రెసిడెంటు శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి. నల్లపరెడ్డి వారి రాజకీయ ప్రాబల్యం జి. ప. వైస్ ఛైర్మెన్ పదవితో కాస్త ప్రారంభమైంది!

—కాలమ్ 11 వ పేజీలో

జిల్లాలో ఇటు వెలుతురు-అటు చీకటి!

జిల్లాలో ఇటు వెలుతురు అటు చీకటిగా ఉంది. ఒకవైపు ఆనందం మరొకవైపు విషాదం; ఒకవైపు ఆశ వేరొకవైపు నిరాశ: ఒకవైపు సస్యశ్యామలం

జిల్లా వార్తలు

యింకొకవైపు దుర్భిక్షం, ఇక్కడ కళకళలాడుతూ, క్కడ వెలవెల బోతూంది. ఇటీవలి కాలంలో ఎప్పుడూ ఎరుగనంతటి దారుణ కటకపరిస్థితులు జిల్లాలో తాండవిస్తున్నాయి.

తుంగభద్రజలాలం పుణ్యమా అని నెల్లూరుజిల్లాకు గండం గడిచిపోతుంది. కానీ నా జిల్లాప్రాంతాలైన మెట్ట తాలూకాల పరిస్థితి హృదయవిదారకంగా ఉంది. ఎటుచూసినా ఎండిన పొలాలు, బీటలు వారుతున్న పొలాలు, దాహంతో అలమటిస్తున్న పశువులు, ఆకలికి అలమటిస్తున్న మూగజీవాలు. కళ్ళలో కొడిగట్టిన ఆశాదీపాలతో రైతులు!

అక్టోబరు నాటి పెనుతుఫానుకు మెట్ట తాలూకాల్లోని చెరువులెన్నో తెగిపోయాయి! అంత వర్షం కురిసినా చుక్కనీరు నిలవకుండా పోయాయి. అప్పటి వర్షానికి కొన్ని ప్రాంతాల్లో ఆర్. 20 వరకూ పంటను సాగుచేశారు. తర్వాత వర్షం కురవకపోతుందా అనే ఆశతో పైకం సాగింపుకున్నారు రైతులు. కానీ అనాటి నుంచి ఈనాటిదాకా జిల్లాలో ఎక్కడా చినుకురాలలేదు; అక్కడక్కడా పిల్లికాలువల క్రింద కొంత సాగుచేశారు

ఐతే పిల్లకాలువలతో దాంతరకు ఈ పొలాలకే పట్టిపోయాయి; కొరవడినందున అన్నీ చివ్వరే చీడపట్టిపోతున్నాయి.

సూళ్ళూరుపేట, వాకాడు, నాయుడుపేట తాలూకాల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పంటలు దెబ్బతిని అట్లుండి, అనేక ప్రాంతాలలో మంచినీటికి కూడా కరువేర్పడి జనం అల్లాడిపోతున్నారు. కొన్ని ప్రాంతాలలో పశువులకు మేతగా కూడా దొరకని పరిస్థితి. కనిపించడంలేదు మేత కూడా దొరకని స్థితి. నాయుడుపేట తాలూకాలో అర్జపూడి, ఉగాలంపల్లి, కొల్లపల్లి, రామాపురం, అరవపాలెం, మెంకలపూడి

—కాలమ్ 12 వ పేజీలో

మైలవరం సీటితో డెల్టాప్రాంతం కుదుటపడింది-
కానీ నాన్‌డెల్టా పరిస్థితి హృదయ విదారకంగావుంది!

కసుమూరు దర్గాలో నిధులు స్వాహా!

కసుమూరు దర్గా ఆదాయం చాలా పెద్దమొత్తంలో దుర్వినియోగమవుతోందట. ఇది వాస్తవమేనా అనుకొంటున్నా గాని కసుమూరు-హజరత్ సయ్యద్ మహమద్ షా గారి దర్గా కమిటీ

ఫకీర్‌గారు 8 తేది నెల్లూరుకొచ్చి, అన్నామంత్రు పేట, కసుమూరు దర్గా లను సందర్శించి సాయంకాలం వెళ్ళారు. వెళ్ళబోయేముందు పత్రికలవారితో కసుమూరు దర్గా దుస్థితిని గూర్చి వివరించారు.

కసుమూరు మస్తాన్ వలీ దర్గా జిల్లాలోనే కాదు, రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందింది; ఇతర రాష్ట్రాలనుండి కూడా భక్తులు వస్తుంటారు. కసుమూరు దర్గా ముస్లిములకే కాదు, ముస్లిమేతరులకు కూడా యాత్రాస్థలమే! ముఖ్యంగా ఉరుసు సందర్భంలో అయితే కసుమూరులో ఇసుకేస్తే రాలనిజనం! ఎక్కడెక్కడినుంచో భక్తులు వచ్చి ముడుపులు చెల్లించి పోతుంటారు.

ఆ జనసందోహం చూస్తుంటే, దర్గాకు ఏటా కొన్నిలక్షల రూపాయల ఆదాయం

-కాలమ్ 11 వ పేజీలో

వేలం ప్రకటన

Rc No Nill Date 8-2-83

నెల్లూరు జిల్లా నెల్లూరు తాలూకా కొండ్లపూడిలో వేంచేసియుండు శ్రీ కోదండరామస్వామివారి హక్కు అనుభవంగల ఈ దిగువ తెలిపిన భూములను దేవాదాయశాఖ కమీషనరువారి అనుమతితో తే 24-2-83ది ఉదయం 10 గంటలకు దేవస్థానమువద్ద బహిరంగవేలములో అమ్ముటకు నిర్ణయించినారు. కావున పాటదారులు యీ దిగువ షరతులకు లోబడి పాటలో పాల్గొనవచ్చును.

షరతులు

1) ప్రతి ప్లాటుకు రు. 500/- ప్రథమధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలయును.
2) పాట తెగినవెంటనే ¼ వంతు మొత్తం చెల్లించి రశీదు పొందవలయును.
3) వేలంపాట దేవాదాయశాఖ కమీషనరువారి ఆమోదమునకు లోబడియుండును.

1. కొండ్లపూడి	246	1-24	మాగాణి	8 ప్లాటుగా
	247	6-31		ఒకటి వరకు
	248	2-36		మైనది
	256	5-53		
	257	4-16		
		19-60		
2. డిటో	245	14-93	,,	2 ప్లాటుగా విభజింపబడినది

పై భూములకు నెల్లూరు కాలువ నుండి ఉమ్మడి వ్యవసాయ కాలువ ఏర్పాటు కలదు.

3. శ్రీరంగరాజపురం	78	11-19	మాగాణి ఏక బిందం

తేది 8-2-83
కొండ్లపూడి

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, మూలాపేట రాజాగారివీధిలో సుమారు 80 అంకణముల స్థలంలో 50 అంకణముల కట్టబడి గలిగిన వార్డు నెం. 20, డోరు నెం. 131-131-ఎ రు గల మిద్దె యిల్లు అమ్మబడును. వివరాలకు:

చిల్లకూరు సుందరరామిరెడ్డి
(దయాకరరెడ్డి బిల్డింగ్సు)
జిల్లాకోర్టు బిల్డింగ్సు ఎదుట నెల్లూరు-3 ఫోన్ : 5471

PHILIPS

Introduces
DREAM MACHINE

Philips Kitchen Aid
MIXER - GRINDER

Sainathan & Co.,
NELLORE Phone: 5078 & 4213

నెల్లూరు నలుచెరుగుల్లో
విదూషకుడు

బెజవాడ గోపాలరెడ్డిగారి ఔదార్యం

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్యాలెస్ యనై గాజుల్ని మహోదారాలన్ని నెల్లూరులో విశ్రాంతిమైన సంఘటనొకటి జరిగింది అదేమిటి. హైదరాబాదుకో స్థిరపడిన ఒక నెల్లూరు వనయిత అర్థికంగా, కాటకంగా చిక్కుపోయిన స్థితిలో, ఆయనకిస్తే మొమలు సహాయానికి వెళ్లి వచ్చారట. అతి అంతంత పనులున్నట్లే చెన్నారెడ్డిగారికి వంపారట. ముఖ్యంగా, చెన్నారెడ్డిగారినుంచి మరో ద్వారం వచ్చిందంటే వాటేమిటి అంటున్నారు.

అసే చెన్నారెడ్డిగారు ఆరేసు హైదరా బాదు వచ్చారట. ఎవరికీ తెలియకుండా చెప్పకుండా చెప్పకుండా, కేవలం ఆ నెల్లూరు వనయిత ఇంటికెళ్ళి, అయమ్మ వరామర్శించి, గుప్తంగా కొంత మొత్తం ఆయన చేతిలో పెట్టివచ్చారట. అంతర్ని ఆశ్చర్యంతో ముంచేసింది సంఘటన, చెన్నారెడ్డిగారి ఔదార్యం. చెన్నారెడ్డిగారితో ఆ వనయితకు ఎప్పుడో పాత పరిచయం మాట; అది యిటీవల చెప్పుతూ చెన్నారెడ్డిని ఆయన కలుసుకోనుగూడా లేదట.

చెన్నారెడ్డిగారిని పైకి చూడ్డానికి గంభీరంగా, ఆరాటవాదిగా కనబడతారు. ఆయనలో ఎంత ఔదార్యం, సంస్కారం దాగి వున్నాయో చూశారా!

రైతులకు సాయం- గడువు పొడిగించారు!

తుఫానుతో నష్టపోయిన రైతులు సహాయంకోసం ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకోడానికి ఈనెల 15 తేది దాకా గడువు పొడిగించారు. అలోగా కలెక్టరాఫీసులోగాని, వ్యవసాయశాఖాధికారి కార్యాలయంలోగాని దరఖాస్తులు యివ్వకోవచ్చునట. దరఖాస్తులు రైతులు స్వయంగా యివ్వాలన్నా గాని, పోస్టుద్వారా పంపకూడదట.

25 తేదిలోగా అధికార బృందాలను పంపి, నష్టాన్ని అంచనావేయించడానికి సన్నాహాలు జరుగుతున్నాయట.

మళ్ళీ తుఫాను కీలకాలూ రాకో పోతాడి. ఇంకా దరఖాస్తులేమిటి, అంచనాలు వేయడమేమిటి?

అధికారవర్గం

జాయింటు కలెక్టరు శ్రీ పాండురంగం గారి బదిలీ అమలుకురాలేదు. అంటే పాండురంగంగారు పోలేదు; ఆయన స్థానంలో నియమించబడిన శ్రీ అన్నప్ప చార్జి తీసుకోలేదు. విశ్వాసులో తనచార్జి కలెక్టరుకు అప్పగించి అన్నప్పగారు చార్జి తీసుకోడానికి నెల్లూరు వచ్చారు; కాని చార్జి తీసుకోగలిగినట్లులేదు.

ఎందుకల్ల అని మమ్మ దగకండి. మిాకు అంత కుతూహలంగావుంటే తర్వాత చూస్తాము!

o o o

నెల్లూరు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. వెంకటేశ్వర్లు కడపకు బదిలీ చేయబడి, వారిస్థానంలో శ్రీ కె. సత్యానారాయణ నియమించబడినారు. ఇంకా పాతవారు పోలేదు, కొత్తవారు రాలేదు.

"పాపం, వెంకటేశ్వర్లకు మంచి ఆఫీసరనే పేరుంది. ఆయన్నింత అకస్మాత్తుగా ఎందుకు బదిలీ చేసినట్లు" అని ఒకరు ప్రశ్నిస్తున్నారు. బదిలీంటు మంచి చెడ్డ ఎరుగుంది? బదిలీ వెనుక ఏకేక మేస్తైగా వుంటేదో మాకు తెలియదు.

రిటైరవుతున్న ఉద్యోగులు

రిటైర్మెంట్ వయస్సు 55 కు తగ్గించడం ఉద్యోగులపాలిటి శాపమే అయింది. జిల్లాలో ఉద్యోగవర్గాలలో ఇది తీవ్రమైన అందోళనను అలజడిని రేకెత్తించకపోయినా, ఎన్.టి.ఆర్. ప్రభుత్వంమీద అసూహితమైన వ్యతిరేకతను కూడా కల్గిస్తూంది. 'రాజీవితో చెలగాట్మా వృద్ధాప్యం'ని ఉద్యోగులు కాపాటంగానే విమర్శిస్తున్నారు.

ఈ ఉత్తరువులు ఉత్తర్వుల వల్ల జిల్లాలో ఎంతమంది ఉద్యోగులు ఆకస్మాత్తుగా నిరుద్యోగులైపోవాలో లెక్క గట్టలేము. బహుశా ఆ సంఖ్య వందలకు మించే వుండవచ్చు. గుమాస్తాలు వగైరా చిన్న ఉద్యోగులేకాకుండా, జిల్లా లెవలు అధికారులుకూడా చాలామంది రిటైరై పోతున్నారు. రెవిన్యూశాఖకు సంబంధించి కలెక్టరు పి.ఎ. శ్రీ పి. కృష్ణారావు, నెల్లూరు ఆర్.డి.ఓ. శ్రీ కె. పి. చిన్నరాజా, కావలి ఆర్.డి.ఓ. శ్రీ పి.వి. మల్సారెడ్డి, ఆత్మకూరు స్పెషల్ డెప్యూటీ కలెక్టరు శ్రీ ఎ. లక్ష్మయ్య, డిస్ట్రిక్టు సప్లయ్ ఆఫీసరు శ్రీ సి.హెచ్. రమణయ్య, ల్యాండ్ రిఫారమ్స్ ఆఫీసర్లు శ్రీ ఎ. లక్ష్మయ్య, ఫారెస్టు సెటిల్మెంటాఫీసరు శ్రీ ఎస్.ఎ.నక్తార్, సెటిల్మెంటాఫీసరు శ్రీ ఎ. డి. వి. రెడ్డి రిటైరైపోతున్నారు. హుజూర్ సిరస్తదారు శ్రీ టి. రామస్వామికూడా రిటైరవుతారు.

డి.ఎం.ఓ. శ్రీ వెంకట్రాయుడు, డి.ఇ.ఓ. శ్రీమతి వత్సలాదేవికూడా రిటైరవుతున్నారు.

జిల్లాలో మొత్తం 12 మంది తాసిల్దార్లు పదవీ విరమణ చేయాల్సివస్తూంది. వారు - సూళ్లూరుపేట: శ్రీ ఎన్. మహాదేవయ్య, పొదలకూరు: శ్రీ ఎండి.అక్బర్, ఆత్మకూరు: శ్రీ వి. వెంకటసుబ్బయ్య, వింజమూరు: శ్రీ పి. ఓబుల్‌రెడ్డి, రాపూరు: శ్రీ పి. కోటయ్య, ఉదయగిరి శ్రీ పి. పార్థసారథి మొదలియార్, ఐందుకూరుపేట- శ్రీ ఎస్. ఎ. వి. శాస్త్రి, వింజమూరు మాజీ తాసిల్దారు శ్రీ ఎన్. వి. రమణయ్య, నెల్లూరు స్పెషల్ తాసిల్దార్లు శ్రీ వి. మల్సారావు, శ్రీ పి. కృష్ణయ్య, శ్రీ కె. బలరామసింగ్.

వీరుకాక 17 మంది డిప్యూటీ తాసిల్దార్లుకూడా రిటైరవుతున్నారు.

సీక్రెట్ టెండర్లు?

కనుపూరు కాల్వ సిల్ట్ క్లియరింగుకు సీక్రెట్ టెండర్లు పిలువబడ్డాయనే గుసగుసలు వున్నాయి. ఈ వదంతుల్లో యథార్థమేదైనా వుందా? గతానుభవం తర్వాతకూడా ఈ పని జరుగుతుందా? అయినా విచారించి చెప్తాము.

మూడుప్రమాదాలు- నాలుగు మరణాలు

ఈ వారంలో మూడు ప్రమాదాలు నాలుగు దుర్మరణాలు-

సౌత్ స్టేషన్ అండర్‌బ్రిడ్జి సమీపంలో 8 తేది మధ్యాహ్నం తిరుపతి ఎక్స్‌ప్రెస్ క్రింద, ఒక తల్లీ బిడ్డ దుర్మరణం పాలయ్యారు. ఘోరం, దారుణమైన దాన్ని చూసి పిరిద్దరూ రైలుపట్టాలు దాటుతున్నారు; ఈలోగా రైలువచ్చింది. తెలుసుకుని పారిపోయేసరికి ఎట్టుంది ఇంకొక రైలు అదేసమయంలో వచ్చింది. పాపం, తల్లి దిక్కుతోచక చేతిలోని మూడునెలల గేళ్ళ పసిబిడ్డను విసిరేసింది. ఈలోగా రైలు ఆతల్ని ఆమెను గుద్దింది; విసిరేసిన పసిబిడ్డనుకూడా రైలు ఆతాపొదిపోయింది. ఇద్దరూ తిత్తు తిత్తు అయిపోయారు. మరీ ఆ తల్లి పరిస్థితి అయితే హృదయ విదారకం. తల, కాళ్ళు, చేతులు, పొట్ట, నుజ్జునుజ్జు అయిపోయాయి; ఆమె ఎవరో ఏమిటోకూడా గుర్తుపట్టలేనంతగా చితికి, మాంసం ముద్దయిపోయింది, ఆ దృశ్యం చూడడానికే ఘోరంగా ఉంది.

ఈ ప్రమాదం జరగడానికిముందు, వీరిద్దరినీ ఆఖరి నిముషంలో ప్రక్కకు లాగడానికి ప్రయత్నించిన ఒక అవిటి పెకుడికికూడా కాలు విరిగింది. అతన్ని ఆస్పత్రిలో చేర్చారు.

o o o

9 తేది రాత్రి 10 గంటలప్పుడు క్రైస్ట్ లౌతిస్టేషన్ దగ్గర ఘోరమైన ప్రమాదం. పెనుమాళ్ల రంగనాథన్ అనే 30 ఏళ్ళ యువకుడు రోడ్డు దాటుతున్నాడు, ఇంతలో ఒకటేవ్వ ఒక్క లారీ యేది వేగంతోవచ్చి అతన్ని గుద్దింది అంతే; పాపం అతను అక్కడికక్కడే చనిపోయాడు. రంగనాథన్ తమిళుడు. ఇక్కడ కారు టీల్లకు క్లీ వ్యాపారం చేస్తున్నాడట.

ప్రమాదం జరిగినప్పుడు తనయంతూరా తేడుండా లేవు నరాకలుపోయాడట అని ఎవరైతేనేం తెలియదు; కనీసం ఇంకా తెలియరాలేదు. ప్రాణా అన్నపుడు ప్రారంభం, సౌత్ స్టేషన్ ఎదుట జరిగిన దుర్మార్గానికి ఒడిగట్టాడంటే, ఆ డ్రయివరు ఎంత గుండెకలిగినవాడై వుండాలి!

o o o

6 తేదిరాత్రి పొదలకూరు వద్ద మరొక ప్రమాదం. ప్రసాద్ అనే నెల్లూరు యువకుడు మోటార్ సైకిల్లో మరొకరిద్దర్ని ఎక్కించుకొని నెల్లూరు వస్తున్నాడట. ఎట్లాజరిగిందోకాని మోటారుసైకిల్ ఒక ఎద్దుబండిని ఢీకొన్నదట; ప్రసాద్ అక్కడికక్కడే చనిపోయాడట; మిగతా ఇద్దరికి దెబ్బలు.

సుచిత్రా పరిణయం సుప్రీంకోర్టు తీర్పు


సుచిత్రాపరిణయం సుప్రీంకోర్టు దాకా పోయి తన్నాను తట్టుకొని తప్పింది సుచిత్రను తాను పెళ్ళాడవని, ఆమెను తనకు అప్పగించాలని విజయకుమార్‌రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన పిటీషను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ త్రోసివేశారు.

సుచిత్రా పరిణయగాథ పాఠకులకు తెలిసిందే. వివాహితుడైన విజయకుమార రెడ్డి సుచిత్రను రహస్యంగా పెళ్ళాడటం, తర్వాత ఆమె తల్లిదండ్రులు ఆతనిమీద కేసుపెట్టడం, అందులో సుచిత్రను తల్లిదండ్రులకు అప్పగిస్తూ తీర్పు యివ్వడం, దానిమీద విజయకుమార రెడ్డి హైకోర్టుకు వెళ్ళినా ముక్కెదురుగావడం-ఇదంతా పూర్వగాథ. ఇప్పుడు విజయకుమార రెడ్డికి సుప్రీంకోర్టుకూడా కలిసిరాలేదు. తర్వాత కథ ఎటూ పోగుతుందో చూద్దాం!

కాలేజిల సమ్మె-విరమణ

కాలేజి ట్యూషన్, పరీక్ష ఫీజుల రద్దు కోసం సోమవారినించి అన్ని కాలేజిల విద్యా

-తరువాయి 7 వ పేజిలో



ట్రాక్టర్లు కావలయును

వాయుడుపేటకు దగ్గర సెలంల్లి గేటువద్ద మట్టిపని చేయుటకు రోజుబాడుగకుగాని, ట్రిప్పులు ప్రకారము గాని 20 ట్రాక్టర్లు కావలయును.

వివరములకు :

1. పనివద్దగాని
2. శ్రీ లక్ష్మి డీజల్ కార్పొరేషన్

ఉయ్యాలకాలవ వీధి-నెల్లూరు.

అందరికీ ఇదే మా ఆహ్వానం
కె.పి. బూసన్స్
షైర్ మకస్

తిరుపతిఎన్నిక (మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకత ఏర్పడిందనేది మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. తిరుపతి ఆర్. టి. సి. డిపోవద్ద ముష్టియెత్తు జెండాయలు కట్టి, తెలుగుదేశం కార్యకర్తలు తమకు స్థానం దొరకడం మహాభాగ్యమని, తాము గుడివాడలో గెలిచి తిరుపతి నియోజకవర్గాన్ని వదులుకుంటానని వేలాది ప్రజలముందు రామారావుగారు ఆవేశంగా చేసిన ప్రసంగం తిరుపతి ప్రజల చెవిలో ఇంకా రింగుమంటూనే వున్నాయి. జనవరి 9 తేదీ వచ్చి గెలిచినట్టు కొంతెత్తు మొక్కు తీర్చుకుంటూ వున్న రామారావుగారి వాగ్దానాన్ని తిరుపతివాసులు మరచిపోలేదు. ఈ వాగ్దానాన్ని గుర్తుచేయడానికి, తిరుపతిని వదులుకోవద్దని చెప్పడానికి. వదులుకుంటే

అభ్యర్థి విషయం సూచించడానికి సైతం రాదుకు పోయి, అన్న దర్శనమైనా దొరకకుంటే, అవమానితులైనట్లు భావిస్తున్న తెలుగుదేశం యువసేన కార్యకర్తలు మరియాలు సూచిస్తున్నది వాస్తవంకాదన లేము.

సాతీరి కున్ఛం తెలుగుదేశంవారి మాతంపోరాటం ప్రారంభ మవుతుల్లో రొత్తగాచేవుంది ఎన్నికల ముందు ఎన్నికోన్ని విందాలు వచ్చి ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసే ఒక హోదాకు నారం రోజులకే పోటు పిలాయించిన చంద్రరాయినాయుడు వ్యవహారం. మాటు అయిన రామారావువీద తీవ్రమైన విమర్శలు అనుమానాలు కలిగించాయి. తెలుగుదేశం

అభ్యర్థి విషయంలో పార్టీలో తీవ్రమైన వివాదమేర్పడింది: అమె అంటే అనుకూలత లేదు. ఎన్నికల రామారావుగారి ఈ నెంరోజుల పాలన ప్రజల్లోని అన్నివర్గాలలో కొంత భ్రమలు తొలగించాయి. అన్నిటికంటే ముఖ్యమైంది– జనవరి ఎన్నికలలో ప్రభుత్వోద్యోగులు తెలుగుదేశానికి బాహాటంగా ప్రతినిధులవలె వ్యవహరించారు; దానికి తోడ్పడ్డారు. ఈనాడు వారంతా రామారావుకు బద్ధ విరోధులు. ఈ ఎన్నికలో తెలుగుదేశానికి, ముఖ్యమంత్రి రామారావుకి ఊపిరిగా అన్నీ మైనస్ పాయింట్లే కావి, ప్లస్‌పాయింటు ఒక్కటీ లేదు.

ఇక కాంగ్రెస్ విషయానికొస్తే కార్యకర్తగా వ్యతిరేకంగా చెప్పడానికి, ప్రచారం చేయడానికి ఏమీలేదు. దానికి ఈసారి ఏత్తైనా వుంటే అనుకూలంగానే! అభ్యర్థి డాక్టర్ రాజశేఖరరెడ్డి విద్యాధికుడు. యువకుడు కావడమేకాదు, కాంగ్రెస్ మంచి పేరుంది. సమితి అధ్యక్షుడుగా ప్రజల సహృదయత అయనకు ఉన్నాయి: అయనతండ్రి ఎం.ఎల్.సి. శ్రీ నారసింహారెడ్డిగారికి పెద్ద మనిషిగా మంచి పలుకుబడివుంది వ్యక్తిగతమైన ఈ అనుకూలతలకు, గతంలో పోరపాటుబడిన కాంగ్రెస్‌వాదులు తమ తప్పును గ్రహించి దారికి వచ్చారు. ప్రజలను నమ్మించి మోసంచేసిన రామారావు వైఖరి; పాదరిసమువంటి చంద్రబాబు ప్రమేయం; తెలుగుదేశం అభ్యర్థి విషయంలో వున్న వ్యతిరేకత, పార్టీలో పేరిక, ప్రభుత్వోద్యోగులలో వచ్చిన మార్పు....ఇవన్నీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాజశేఖరరెడ్డికి వున్న అనుకూలాలు.

పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన అనుకూల ప్రతికూలాలివి. ఇక పోలింగ్ నాటి వరకు ఈ విధంగానే వుంటాయో, మార్పేమైనా వస్తుందో చెప్పలేము. ●



శ్రీ కామిరెడ్డి ఆదిశేషయ్యశెట్టిగారు 4-2-83 తేదిన జరిగిన సర్వసభ్య సమావేశములో శ్రీ సర్వోదయ ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి. వీరు కె. ఎ. సి. కాలేజి దాతలు. ఎన్నో ధర్మకార్యములు చేసిన దాతలు.

పెళ్లేటి రామిరెడ్డి క్లబ్

గూడూరు

జిల్లాస్థాయి క్యారమ్స్ పోటీలు

మా క్లబ్ వార్షికోత్సవ సందర్భమున ఈనెల 23 తేది నుండి జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీలు నిర్వహింపబడును. విన్నర్స్ మరియు రన్నర్సుకు నగదు బహుమతులు ఈ క్రింది విధముగా ఇవ్వబడును. పాల్గొన దలచినవారు 17-2-83 తేదీలోగా ప్రవేశ రుసుముతోకూడా క్రింది చిరునామాకు ఎంట్రీలు పంపింపవలసినదిగా కోరడమైనది.

	సింగిల్స్	డబుల్స్
విన్నర్స్ :	రూ. 250/-	రూ. 350/-
రన్నర్స్ :	,, 150/-	,, 250/-
ప్రవేశరుసుము ,,	5/-	,, 10/-

జి. శంకరరెడ్డి
కార్యదర్శి
పి. ఆర్. క్లబ్, గూడూరు-524 101.

ముఖ్యమంత్రి

(మొదటిపేజీ తరువాయి)

ధర్మోపన్యాసం కాదిది!

అకస్మాత్తుగా రిటైర్ కమ్మంటే ఉద్యోగులలో కొందరైతే ఆత్మహత్య చేసుకోవడంతప్ప గత్యంతరం వుండదు. దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకున్నవారికి దిగులులేదు. కాని ఒకటోతేదీకోసంఎదురు చూసేవాళ్లకిమాత్రం దారుణమే. పిల్లల చదువులు, పెళ్ళిళ్లు, ఇతర ఎన్నోసమస్య లుంటాయి. ఇక మూడేళ్ళుందిగదా, పిల్లల చదువులు పూర్తయి నిలదొక్కుకుంటారు. ఈలోగా పెళ్ళిళ్ల అయిపోతాయి, వచ్చే పెన్షన్ పెట్టుకొని కృష్ణరామా అనుకుందా మనుకునేవాళ్ల పరిస్థితేమవుతుంది. వారికి ఈవ్ తరువు పిడుగుపాటుగానేవుంటుంది.

అందువల్ల ముఖ్యమంత్రి రామారావు గారు పునఃపరిశీలించాలి; అన్నికోణాల నుండి పర్శీలోచించాలి; ఉద్యోగులు అభాగ్యులుకాకుండా, వారికి వెనలు బాటుగా వుండే నిర్ణయాన్ని తీసుకోవాలి. ముష్టియెద్దుమంది ఇంటికి పోవలసి రావడమేకాదు; ఒక్కసారి అనుభవజ్ఞులందరూ ఉద్యోగవిరమణచేస్తే పరిపాలనలో సమర్థత ఏమవుతుందనే విషయాన్ని కూడా పరిశీలించాలి ప్రజలు. ప్రజాభిప్రాయమే తమకు మార్గదర్శకమంటారు ముఖ్యమంత్రి; ఇప్పుడు ప్రజల పాపమూరుతంతా ఉద్యోగులమీద వున్నదనేది వారు గ్రహించాలి. యాభై అయిదేళ్ళ వుత్తరువువల్ల లాభపడేవారు, వంతోషపడేవారు ఉద్యోగులలో లేరని మేమనము. కాని దెబ్బతినబోయేవారి విషయం సానుభూతితో పరిశీలించాలని మా విజ్ఞప్తి. ●

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

ర్థులా 7 తేది నుండి 10 తేది దాకా సమ్మెచేశారు ఎప్పుడో తుఫానుముందు కరువుకోసంగా ఫీజులు రద్దుచేశారు ఆ ప్రభుత్వ ప్రకటన. అసలు ప్రభుత్వమే మారిపోయినా ఉత్తర్వురూపంలో కాలేజీలకు చేరలేదు. కాలేజీల్లో ఫీజులు కట్టమని విద్యార్థులను తొందరచేయడంతో వారు ఆందోళనకు దిగారు. నాలుగురోజులు జిల్లాలోని అన్ని కాలేజీలు బంద్ అయ్యాయి. 9 తేది జన సమావేశంలో వున్న మంత్రి శ్రీనివాసులురెడ్డిని విద్యార్థులు కలుసుకొని, తమకోర్కెలు తెలియజేశారు. కాని ఆయన యిచ్చిన హామీలు, దిష్టిబొమ్మ దహనాలు వ్యతిరేక నినాదాలు కూడా చేశారు. అయితే విద్యార్థులు ఎక్కడా తొందరపడలేదు దానికి వారిని అభినందించాలి.

ఫీజుల రద్దు చేస్తున్నట్టు 10 తేది ప్రకటన రావడంకో సమ్మె విరమించారు.

కత్తిపోట్లు

ఆత్మకూరు బస్టాండులో 9 తేది ఉదయం భట్టా ఆరోగ్యస్వామి (40) అనే యువకుడు నీరపల్లిమీద హత్యాయత్నం జరిగింది. వేలు అనే ఇంకొక నేరస్తుడికి, ఆరోగ్యస్వామికి దొంగసొమ్ము పంపకంలో ఏదో వివాదం వచ్చిందట ఆ ఆగ్రహంతో వేలు, ఆరోగ్యస్వామిని కత్తితో పొడిచి పారిపోయాడట. ఆరోగ్యస్వామిని వెంటనే ఆస్పత్రికి తరలించారు; అతనిప్రాణం కోలుకొంటున్నాడు. వేలు మాత్రం అందుబాటులేదు.

గంజాయి వీరులకు జైలుశిక్ష

అరుణాచలం గంజాయి ఏ. ఏ. ఎల్. 1535 అంబాసిడర్ కార్లో అక్రమంగా రవాణాచేస్తూ తడకలబాటవద్ద అన్న ఉంగా దొరికిపోయిన ఉడ్‌హౌస్ కాలనీకి చెందిన రెడ్డిపల్లి సాయిబాబా, రెడ్డిపల్లి వెంకటేశ్వర్లుకు తలి రెండేళ్ళ చందవళ్ల కాలుశిక్ష, రు 200 లు జరిమానా విధించారు. రెండవ అదనపు ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేట్ శ్రీ ఎస్ వెన్నయ్య. నేరం జరిగింది 1980 జూలై 6 తేది అయితే, తీర్పువచ్చింది మొన్న జనవరి 27 తేది. ఆ శిక్షతోపాటు కారుకూడా ప్రభుత్వం కూడా చేసుకోవాలని తీర్పులో అన్నారు

సినిమా ఫక్కీలో బియ్యం స్మగ్లింగ్

నెల్లూరునుండి మద్రాసుకు నిత్యం రైళ్ళు, తుర్లాలు లారీల బియ్యం అక్రమంగా రవాణాఅవుతూంది. అధికారులు ఎంత పకడ్బందీ ఏర్పాట్లుచేసినా, పోయేలారీలు పోతూనే వున్నాయి. మరి ఇటీవల వారం పదిరోజులుగా ఈ స్మగ్లింగ్ వ్యాపారం జరిగిగిపోయిం, సినిమా ఫక్కీలో జరుగుతూంది.

స్టోన్‌హౌస్ పేటకుచెందిన వ్యాపారులు నాయుడుపేట లారీ యజమానుల రహస్యంగా ఒప్పందానికి వచ్చి. బియ్యం లారీ కొక్కిస్తారట ఈ రవాణాదార్లు 5 నుండి పదివేల మధ్య నంటుందట.

నాయుడుపేటదాకా ఇవి మా మూలు గానేపోతాయి అక్కడినుంచి లారీముందు వెనుక రెండు కార్లు బయలుదేరాయట. ఎవరైనా అధికారులు రోడ్డుమీద గస్తీతిరుగుతుంటే, ఒక కారు ముందుగాపోయి లారీని హెచ్చరించి, దారిమళ్ళించి పక్కగా మూలకు తరలించి, నిలిపిపెస్తారట. రెండవకారు ఆ అధికారుల వాహనాన్ని వెంటాడి, వారు తిరిగి వెళ్ళిపోయిన తర్వాత లారీకి గ్రీన్‌సిగ్నల్ పంపుతుందట. మధ్యలో అధికారులు ఎవరైనా

పాసూటించి లారీనిగాని, కారునుగాని పట్టుకోపోతే, వీరు వారిమీద దౌర్జన్యం చేయడానికికూడా సిద్ధమైవుంటారట. ఎంత వరకు నిజమోగాని, వీరిదగ్గర రివాల్వర్లు కూడా వున్నాయని చెబుతున్నారు.

ఈ తరహాలోనే మొన్న 4తేది రెండు లారీల బియ్యం మద్రాసుకు తరలిస్తుంటే, విజిలెన్సు సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ నరసింహారావు వాటిలో ఒకదానిని పట్టుకోగల్గారు. ఇంకొకటి, అతికాయం తప్పించుకు వెళ్ళిపోయిందట. ఇక దాక్షిణ్యం దొంగరవాణాను అరికట్టడం చేస్తున్నట్లుకూడా అధ్యయనానికి అందుకింకేదైనా మార్గం వెతకడమే ఉచితం. ●

In the Court of the District Judge (Motor Accidents Claims Tribunal), Cuddapah

O. P. No. 82 of 1982

Manchem Lakshamma
-Petitioner

Vs.

1. K. P. Savithramma, Wife of Kondaiah, Lorry Owner, D. No. 27/79, New Road Kurnool
2. The United India Assurance Co., Ltd., Cuddapah
-Respondents

Notice to First Respondent

Please take notice that the above petition filed by the Petitioner claiming compensation from you has been posted to 4-3-83 for your appearance and objections, if any, and on your failure to appear before the said Court personally or through your Counsel to state your objections to the claim on the appointed date the matter will be proceeded and decided ex-parte.

(By Order of Court)
-T. L. Narasimha Charlu
Advocate for Petitioner

నెల్లూరులో
చిత్రలేఖనంమీద
అభిలాషవుండి,
పై పూర్తుకుపోయి
నేర్చుకోలేందుకు
అర్థికంగా వెసులుబాటువున్న వారు
ఇంకెవరైనా వరే

మన పూర్తోనే-
చిత్రలేఖనంలో ఎన్నో
ఏండ్లుగా
పరిశ్రమ చేస్తున్న

దాశరథి
(Dip. in Painting)
గారచే చిత్రలేఖనం
శిక్షణ ఇవ్వబడును.
ఈరోజే మమ్ము కలుసుకోండి:

సింహపురి
చిత్రకళానికేతన్
డోర్ నెం. 16/2660,
రాములింగాపురం,
నెల్లూరు-524 003

జిల్లాలో పరిశ్రమలు

(4 వ పేజీ తరువాత)

ఫ్యాక్టరీ తిప్పుతున్నారు; సంవత్సరానికి ఐదువేల టన్నుల స్టీల్ ఉత్పత్తి అవుతుందని, మూతపడకుండా ఉండే ప్రయత్నం కల్పిస్తున్నదని అన్నారు: 19 ఎకరాల స్థలంలోనూ కేటాయించాలన్నారు. మరి ఇన్నాళ్లకి అభివృద్ధి ఎలావుందో తెలియదు: అసలు ఏ ర్యాలు ఏమిటో తెలియదు.

జిల్లాలో ఉన్న పరిశ్రమలు కొన్ని మాత్రమే. తెలుగుగంగ పథకం ఏర్పాటు తర్వాత జిల్లాలో వ్యవసాయ ప్రధాన్యత ఉంటుంది. కానీ ఇప్పటికీ పరిశ్రమలు వెనుకబడే ఉన్నాయి.

ఇది కాక భారీపరిశ్రమల విషయానికి వస్తే జిల్లాలో ప్రధాన పరిశ్రమలు లేవు. సిమెంట్ ఫ్యాక్టరీ, షుగర్ ఫ్యాక్టరీ వంటివి వస్తాయని ఆశిస్తున్నారు. గూడూరులో ఎస్. వి. కృష్ణారెడ్డి కూడూరు సమీపంలో రెడ్డి కెమికల్స్ ఉన్నాయి.

పరిశ్రమల మంత్రి మండలిలో విస్తారంగా చర్చ జరిగింది. జిల్లాలో విస్తారంగా కాపర్ నిక్షేపాలున్నాయి. పైగా జీవనోపాధి కల్పించాలి.

సరకొత్త సూళ్ళూరుపేట ఆదిరామి కోటలో 200 మంది కార్మికులున్నారు. వారికి జీతభత్యాలు తీసుకోవటంలో ఇబ్బందులున్నాయి.

ఇక చిన్నతరహా పరిశ్రమలు గురించి చెప్పాలంటే ఏర్పాటు చేయాలి. ఎన్ని పరిశ్రమలు ప్రారంభమయ్యాయో తెలియదు. ఎన్ని మూతపడ్డాయో తెలియదు.

పూర్తిగా తెలియదు. ఈ జిల్లాలో ఎన్ని చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయో, ఎన్ని మూతపడ్డాయో కూడా తెలియదు.

జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధించాలంటే మొదట ఏం చెయ్యాలి? జిల్లా ప్రధానంగా వ్యవసాయ ప్రాంతం కదా? వరి, చెరకు, నిమ్మ, జొన్న, సజ్జ ఎన్ని పంటలు పండుతున్నాయి? వాటి ఆధారంగా ఎన్ని పరిశ్రమలు స్థాపించవచ్చు?

వెంకటగిరి, రాపూరు, ఉదయగిరి ప్రాంతాలలో అడవులున్నాయి. అటవీ ఆధారిత పరిశ్రమలు స్థాపించవచ్చు. జిల్లాలో ఉప్పు పరిశ్రమ విస్తారంగా ఉంది.

గూడూరు ప్రాంతంలో మైకా గనులు ఉన్నాయి. ఇప్పుడు మైకా ఉత్పత్తి తగ్గిపోయింది. గూడూరు మైకా పరిశ్రమ స్థితిగతులు చెప్పుకోదగ్గవి కావు.

నాయుడుపేట ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు విస్తారంగా ఉన్నాయి.

శ్రీహరికోట రాకెట్ కేంద్రం సమీపంలో ఉంది. కానీ ఆ ప్రాంతంలో పరిశ్రమలు లేవు.

కోట తాలూకా ప్రాంతంలో 130 కిలోమీటర్ల సముద్రతీరం ఉంది. చాలా చేపల పరిశ్రమలు, రొయ్యల పరిశ్రమ అభివృద్ధి చెందవచ్చు. ఎంతో అభివృద్ధి చెందవచ్చు.

జిల్లాలో ఉన్న పరిశ్రమలకు ఆధారాలు ఉన్నాయి. పులికాట్ సరస్సు ఉంది. అందులో ఎంతో విలువైన సంపద ఉంది....!!

అధికారుల నిర్లక్ష్యం ప్రధానమైనదని అంటారు. ఏమైనా వుపయోగించగల ముడి పదార్థాలు ఇక్కడ లభ్యమవుతాయని అమెరికా 'హిందూ' పత్రికలో ఒక వ్యాసం ప్రచురితమైంది.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధికి ఏం చేసింది?

ఇండస్ట్రియల్ ఎస్టేట్ల విషయంలో మూడు ఉన్నాయి. నెల్లూరు దర్గామిట్టలో 1962 లో 33 ఎకరాలలో 28 షెడ్లతో స్థాపించిన పారిశ్రామికవాడ ఉంది. మొత్తం 93 ప్లాట్లు కేటాయించారు. 83 యూనిట్లు కేటాయిస్తే వాటిలో 48 మాత్రమే ఉత్పత్తిలో ఉన్నాయి. 30 యూనిట్లు మూతపడ్డాయి.

గూడూరులో 25 ఎకరాల్లో 37 ప్లాట్లలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ స్థాపిస్తే, ఇప్పటికి కొన్ని పరిశ్రమలు ఏర్పడ్డాయి.

అదేవిధంగా కావలి, కోవూరు ప్రాంతాల్లో కూడా పారిశ్రామిక వాడలున్నాయి. 23 ఎకరాలలో 35 ప్లాట్లు తయారు చేశారు.

నెల్లూరు టౌన్‌లో వేదాయపాలెం ప్రాంతంలో ఆటోనగర్ వస్తుందని అంటున్నారు. 33 ఎకరాలు కేటాయించారు: 257 ప్లాట్లు తయారు చేశారు. వేదాయపాలెంలో 52 ఎకరాలలో స్థాపించదలచిన ఉడ్ కాంప్లెక్స్ పరిస్థితి ఏమిటో తెలియాలి.

దహా రంగంలో నెలకొల్పిన జరీ ఫ్యాక్టరీ మూతబడిపోయింది. పవర్‌లూమ్ మిల్లు, హీక్ సెట్టింగ్ ప్లాంట్ క్షీణదశలో వున్నాయి. జిల్లాలో మంజూరు చేసిన పరిశ్రమలు, చిన్నచిన్న వ్యాపారాలు తప్ప, జిల్లాలో మధ్యతరకం పరిశ్రమలు లేవు.

ఏ కోణంనుంచి చూసినా, జిల్లాలో పరిశ్రమలు ఎదుగూబొదుగూలేని స్థితిలో వున్నాయి. జిల్లాలోని వనరులకు తగిన పరిశ్రమలు ఏర్పడాలి. ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. పారిశ్రామికాభివృద్ధికి, అర్థికోన్నతికి వీటి యోగం ఏ మనకు ఏదో ఎప్పుడో....

నాయుడుపేట గ్రామ పంచాయితీ
టెండరు నోటీసు

Roc. No. 21/81 A-1 Date 7-2-83

నెల్లూరుజిల్లా నాయుడుపేట తాలూకా, నాయుడుపేట గ్రామపంచాయితీ వారు ఈ క్రింది పనులు చేయుటకు మరియు వస్తువుల సప్లయి చేయుటకు తే 21-2-83ది సోమవారము మధ్యాహ్నము 3 గంటలవరకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేదినము మధ్యాహ్నము 4 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు దాఖలుచేయువారు నిర్ణీత ధరావత్తును రొఖ్ఖరూపమున చెల్లించి, రశీదు పొంది టెండరు వెంట జతపరచి దాఖలు చేయవలెను. ఇతర వివరములు ఆఫీసు పనివేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

—పనులకు టెండరు—

క్ర. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు
1)	అకుతోట వంకలో బ్రిడ్జి నిర్మించుట	35000/-	1750/-
2)	6వ వార్డులో మెయిన్‌రోడ్డు ప్రక్కన బ్రిడ్జి నిర్మించుట	35000/-	1750/-
3)	వైద్యశాలవద్ద పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
4)	తుమ్మూరు గ్రామశక్తి దేవాలయంవద్ద పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
5)	తుమ్మూరు హరిజనవాడ గేటువద్ద పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
6)	తుమ్మూరు కొత్త హరిజనవాడ వద్ద పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
7)	తుమ్మూరు ఇందిరానగర్ కాలనీలో (పాత హరిజనవాడలో) పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
8)	సంజయ్ గాంధీనగర్ కాలనీలో పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
9)	సంజయ్‌గాంధీనగర్ కాలనీలో 2 వ పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
10)	పరహారెడ్డికండ్రిగ వర్షిపాలెంలో పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
11)	పరహారెడ్డి కండ్రిగలో పిల్లరుపాయింటు వేయుట	2000/-	100/-
12)	పాపారెడ్డికండ్రిగలో పిల్లరుపాయింటు వేయుట	2000/-	100/-
13)	5వ వార్డు రాజగోపాలపురములో పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-
14)	కాళహస్తి రోడ్డు గిరిజనకాలనీలో పిల్లరు పాయింటు వేయుట	2000/-	100/-

వస్తువుల సప్లయి చేయుటకు టెండరు

క్ర. నెం.	సప్లయి చేయవలసిన వస్తువుల వివరము	ధరావత్తు
1)	R.c.c. సిమెంటు తొట్లు సప్లయిచేయుట సైజు : 1) వ్యాసార్థము 3' 6" 2) ఎత్తు 4' 3) మందము 4"	150/-

యస్. వెంకటాచలం
కార్యనిర్వహణాధికారి

మేము - మీరు
(3 వ పేజీ తరువాత)

విషయంలో నిష్పాక్షికంగా విచారణ జరిపించడం జరగలేదు. రామారావుగారి ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నందుకు అభినందించవలసిందే. పైగా విచారణ సంఘాన్ని నియమించిన తర్వాత ఆ సంఘటనపైన ఎవరూ వ్యాఖ్యలు చేయకూడదు. అది మీరు పాటించాలి. వాస్తవాలు తెలుసుకోకుండా కారణమంటూ నిరాధారమైన నిర్ధారణ చేయటం అది సమంజసంకాదు.

ఈ సంఘటనపైన కాంగ్రెస్‌వారు మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఆ దళితుల సంఘటన జరిగింది కాంగ్రెస్ హయాంలో అన్నది వారు మరచిపోతున్నారు. కాంగ్రెస్‌వారికి నిజంగా దళితులమీద అభిమానం ఉంటే కారంచేడు సంఘటనమీద కాదు. దీనికి ముందు జరిగిన సంఘటనలపై వీరెందుకు నోరు విప్పలేదు. ఏ రాజకీయ కారణాలతో అయితే అప్పుడు వారు మూగబోయారో, ఆ రాజకీయ ప్రయోజనాల కోసమే ఇప్పుడు విమర్శిస్తున్నారు. ఇతే పత్రికలుకూడా ఆ ధోరణినే అనుసరిస్తే, ఇక నిష్పాక్షికత, పత్రికాస్వేచ్ఛకు అర్థం ఏమిటి?

నెల్లూరు — వి. ఎస్. రామయ్య

మంత్రులు : విందులు

ఆగేపూరు మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తన తొలి జిల్లా పర్యటనలో విందులు వినోదాలతో గడపడం (ఫిబ్రవరి 4) బాధాకరమైన విషయం. ఎన్. టి. ఆర్ ప్రభుత్వానికిరాగానే మంత్రులు విందులు వద్దన్నారు. మరిచిపోయి నిర్లక్ష్యంగా ప్రకటించడం ఎంత అవినీతో, అలాంటివి తిరగకముందే అనేకాన్ని ఆర్భాటాల్ని ప్రజలముందే మంటగలపడం అంత అభినందనీయం.

శ్రీనివాసులురెడ్డి మంచి ప్రజల ఆశీస్సులు ఉన్నవారు. ఆయన తన ధోరణి మార్చుకోకపోతే, అచిరకాలంలోనే జిల్లాలో ఆయన అప్రతిష్ఠపాలు కావడం తథ్యం.

నెల్లూరు —కె. సుబ్బారావు.

స్మృత్యంజలి



మరణం : 9-2-79
మాదిరాజు లింగయ్య
B.A., F.I.A.
అకౌంటెంట్స్ ప్రాక్టీషనర్
గారి వార్షిక వర్థంతి సందర్భంలో
మా శ్రద్ధాంజలి
యం. నాగేశ్వరరావు
డాక్టర్ ఆఫ్ రెవిన్యూ
నెల్లూరు

విడుదలకు నోచుకోలేక వంద చిత్రాలున్నాయి!

దక్షిణాదిన 1982 లో అధికసంఖ్య చిత్రాలను నిర్మించింది తెలుగువారే. ఆ సంవత్సరం తెలుగులో 134 చిత్రాలు విడుదలయినాయి. వాటిలో 90 సైజు చిత్రాలు; 124 సాంఘిక చిత్రాలు.

విచిత్రమేమంటే 1982 సంవత్సరాంతానికి సెన్సారయినా విడుదల కాని చిత్రాల సంఖ్య మూడువందలున్నాయి. అంటే ఈ చిత్రాలను పంపిణీ చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదన్నమాట. ఒక్కో చిత్రానికి నిర్మాణవ్యయం కనీసం పక్షం అయిదులక్షలు వేసుకున్నా, మొత్తం ఎన్నికోట్లరూపాయలు అనవసరంగా నష్టపోయారో ఆలోచించండి.

బ్రహ్మానందరావు

దీనికి కొంతవరకు కారణం ఈనాటి డిస్ట్రిబ్యూషన్ పద్ధతే అయినా, ఎక్కువ భాగం ఒక ప్రణాళిక కార్యక్రమం లేకుండా చిత్రనిర్మాణానికి దిగటమే ముఖ్యకారణం.

ఈరోజుల్లో కొత్తగా రంగుల చిత్రాన్ని నిర్మించాలన్న కనీసం ఎనిమిది లక్షలవుతుంది. ఈమొత్తాన్ని నిర్మాత పెట్టలేని పెట్టాల్సిందే. ఇదివరకటిలాగ డిస్ట్రిబ్యూటర్లు డబ్బు అడ్వాన్సుగా ఇచ్చే పద్ధతిపోయింది. అందువల్ల కొత్తపద్ధతిలో అయితే చిత్రాన్ని పూర్తిగా చూడగాని ఎవరూ కొనుక్కోవటానికి రావటంలేదు.

ఈపరిస్థితుల్లో లక్షా, రెండులక్షలు పెట్టుకొని చిత్రాన్ని నిర్మించేందుకు ముందుకురావటంవల్ల ప్రయోజనంలేదు. అలాచేస్తే, నానాఅవస్థలుపడి పూర్తిచేసిన తరువాత విడుదలకాని వందచిత్రాలయి వుండాలి!

నవత కృష్ణంరాజు

ఈ ప్రపంచంలో 'హిపోక్రసి' ఎక్కువ. అందులో సినిమారంగంలో యింకొంత మోతాదు ఎక్కువగానే

—తరువాయి 10 వ పేజీ

అక్కినేని ఎగతాళి చేసినా హీరో అయ్యాడు మోహన్‌బాబు!

"శివరంజని" చిత్రనిర్మాణంలో వుండగా మోహన్‌బాబు అంటుండేవాడు "ఈచిత్రంలో హీరోని నేనే"అని! హీరో వేషాలువేయాలని అతనికి అంత ఆగగా వుండేది. మోహన్‌బాబు హీరోవేషాలు వేస్తాడట" అని అక్కినేని నాగేశ్వరరావు ఒకసారి బహిరంగసభలో పరిహాసంచేశారు కూడా!

కాని దాసరి నారాయణరావు హీరోను చేశారు మోహన్‌బాబుని! 'పాలు నీళ్ళు' చిత్రం అతనికి మంచిపేరు తెచ్చింది. వాటితరువాత విలన్ వేషాలు తగ్గించాడు! 'దేవత' చిత్రంలోని అతని పాత్రపోషణ అద్భుతంగావుంది. ఆ చిత్రానికి అదే హైలైట్!

మోహన్‌బాబు నిర్మాతగా మారి 'ప్రతిజ్ఞ' చిత్రాన్ని నిర్మించి విజయం సాధించాడు! తనకొక 'యూనిట్'ను ఏర్పాటుచేసుకొని నిలబడ్డాడాయన. ఆయన నటించిన 'ప్రళయగర్జన' చిత్రం ఆర్థిక విజయాన్ని సాధించింది. ఇప్పుడు 'ధర్మపోరాటం' చిత్రాన్ని నిర్మించి విడుదల చేశాడు.

ముద్దుముచ్చటలేని మొగుడు

చాలాకాలంతర్వాత కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం వహించిన సినిమా చూడామనుకొని వెళ్ళిన ప్రేక్షకులకు నిరాశ కలిగిస్తుంది "ముద్దులమొగుడు" (శ్రీ. నాగార్జున) బాగానే దటించినా కథలో చిక్కదనంగానీ; సన్నివేశాల్లో బిగిగానీ లేకపోవడంవల్ల చిత్రం అంతా ప్రేక్షకుడి సహనాన్ని పరీక్షించి దలిపెడుతుంది.

చిత్రంలో చెప్పుకోదానికి పెద్దగా కథేమీలేదు ఒక అమ్మాయి అబ్బాయి ప్రేమించుకొని పెళ్ళిచేసుకోవడం-పొట్లాడుకుని విడిపోవడం, మళ్ళీ కలుసుకోవడం-ఇంతేకథ. ఈ కథను వెండితెరమీద రెండున్నరగంటలు చూపడానికి దర్శకుడు పడినపాట్లు చెప్పనలవికానివి.

మామూలుగానే అమ్మాయి అబ్బాయి కార్లలో ఎదురెదురుగావచ్చి ఆగిపోవడంతో వస్తుపార్కులాలో వాళ్ళపరిచయం మొదలవుతుంది. అక్కడ్నుంచి వాళ్ళపరిచయం పెరిగిపెరిగి ప్రేమగామారి పెళ్ళికి దారితీస్తుంది. హీరో ప్రసాద్ (అక్కినేని) పేదవాడు, నాటకాలరాయుడు, రచయిత.

భారతి

హీరోయిన్ దుర్గ (శ్రీదేవి) లక్షాధికారి ఏకైకపుత్రిక. వీళ్ళిద్దరి సంసారంలో అంతస్తుల అంతరాలు, తప్పనిసమస్యలు తలెత్తాయి. అలాంటి సమస్యతో గతంలో అనేక చిత్రాలు వచ్చాయి.

అయితే ఇందులో వీళ్ళిద్దరూ పోట్లాడుకోడానికి ఎక్కడా బలమైన కారణం గానీ, ఎటువంటి ప్రేక్షకులకు సానుభూతి కలిగించే సన్నివేశాలు, సంఘర్షణలుగానీ లేకపోవడంతో కథ తేలిపోతుంది.

ప్రసాద్ చక్రపాణి అనే కలంపేరుతో రచనలుచేసే ప్రఖ్యాత రచయిత. ఆ విషయం ప్రేమించి పెళ్ళిచేసుకున్న భార్యకుకూడా చెప్పడు. ఎందుకుచెప్పడు అన్నది అర్థంకాని విషయం. చక్రపాణి రచనలంటే దుర్గకు ప్రాణం. ప్రతిపత్రికలోనూ చక్రపాణి రచనలు కోకొల్లలుగా వస్తుంటాయి. అయినా చక్రపాణి జేబులో ఎప్పుడూ డబ్బుండదు. తను డబ్బు అడిగితే లేదన్నాడన్న కోపంతో దుర్గ పుట్టింటికి వెళ్ళిపోతుంది. మళ్ళీవస్తుంది-మళ్లీపోతుంది-మళ్లీ వస్తుంది.మళ్ళీ-మళ్లీ-ప్రేక్షకులతోపాటు తల్లిదండ్రులూ విసిగిపోతారు. చివరకు దుర్గకు బుద్ధిచెప్పడానికి అందరూకలిసి నాటకాలు ఆడతారు. చివరికి అక్కడ ప్రసాద్‌కు టి.బి. వస్తుంది. అది భార్య లేకపోతే వచ్చి, భార్యరాగానే తగ్గిపోయే టి.బి. దానికి మందులేమీ ఉండవు. ఆఖరుకు హీరో హీరోయిన్ కలుసుకోవడంతో కథ ఎప్పటిలాగే సుఖాంతం అవుతుంది.

కంఠబాబు, సుహాసిని. ఎస్. వరలక్ష్మి, సత్యనారాయణ ప్రముఖపాత్రలు పోషించి కథను బలవంతంగా నెట్టుకొస్తారు. ఒక్క ఓగేష్ హాస్యంమాత్రం అక్కడక్కడా నవ్వించి ప్రేక్షకులకు రిలీఫ్ యిస్తాడు. చివరి సన్నివేశాల్లో అక్కినేని పిచ్చిలాలా ప్రవర్తించి శ్రీదేవి సాధిస్తుండటం చూస్తే హీరోపట్ల ప్రేక్షకులకు జాలికలగవచ్చు. కలక్కపోవచ్చు. అతను ముద్దుమొగుడు ఎలాఅయ్యాడని బుర్రబద్దలుకొట్టుకుంటున్నా అర్థంకాదు. మాటలకు డైరెక్టుగా చెప్పలేక తలిదండ్రులు. అన్నవదినలు నాటకం. అర్థం కూడా కనిపిస్తుంటుంది.

—తరువాయి 10 పేజీ



'మనిషికో చరిత్ర'లో అన్నపూర్ణ, మాదుతీరావు

తమిళానికో తర్జుమా 'మనిషికో చరిత్ర'

ఇటీవల వచ్చిన చిత్రాలలో 'మనిషికో చరిత్ర' కొత్త బాగుంది. 'బాగుంది' అని ఒక తెలుగుచిత్రం అనిపించుకున్నదంటే దానర్థం 'కాపీచేయడం బాగుంది' అని! 'కుడుంబం ఒరు కదంబం' అనే తమిళ చిత్రానికి 'మనిషికో చరిత్ర' ముక్కస్య ముక్క తెలుగు తర్జుమా అట! కాబట్టి ఈ తెలుగు చిత్రంలోని బాగు ఆ తమిళ చిత్రం సొంతం అన్నమాట.

అతే కాపీ అయినా చక్కగా చేశాడు తాతినేని ప్రసాద్. పైగా ఇది కాపీచిత్రం అనే అనుమానం ఎక్కడా కలగకుండా చేశాడు ఇటీవల తెలుగు సినిమాల్లో ఒక కొత్తధోరణి కనబడుతోంది. చిన్న ప్రేమ కథనో, లేక కుటుంబగాథనో తీసుకొని, ఆద్యంతం దాన్ని హాస్యంతో నింపెత్తేస్తున్నారు. మనకునిత్యజీవితంలో ఎంతో కఠినంగా బాధాకరంగా కనబడే వాస్తవిక పరిస్థితుల్ని కూడా హాస్యంతో పైపూతపూసి చేస్తున్నారు. ఇదొక రకం పలాయనవాదం.

'మనిషికోచరిత్ర'లో ఈధోరణి లేకపోలేదు; కానీ అది భావస్తుపను మరుగుపర్చేటంతవరకు కథ కేమంత ప్రమాదం జరగలేదు. ఈచిత్రంలో నాలుగు మధ్యతరగతి కుటుంబాలున్నాయి. ఒక్కొక్క కుటుంబానిదొక్కొక్క సమస్య. అతే అన్ని సమస్యల పునాదుంలో వున్నది ఒక్కటే. ఆర్థిక సమస్య. దీనికి దర్శకుడు యివ్వదగినంత ప్రాముఖ్యం యివ్వలేదుకానీ, అసలు కొత్తగా కనిపించకుండా చేయలేదు. మురళీమోహన్- సుహాసిని కొత్త కాపురంలో ఈ సమస్యను స్పష్టంగానే చెప్పాడు. అంతకంటే స్పష్టంగా మాదుతీరావు, అన్నపూర్ణ కాపురంలో చూపగల్గాడు. ఈచిత్రానికి ప్రాణంపోసింది మాదుతీరావు కుటుంబగాథే! అందులోని

సమీక్ష

'డ్రామా'ను దర్శకుడు బాగా ఉపయోగించుకోగల్గాడు.

అతే ఇంతకూ దర్శకుడు చెప్పదలచుకున్నదేమిటో స్పష్టంగాదు. ఆడవాళ్లు ఉద్యోగాలు చేయాలంటాడా, వద్దంటాడు? మురళీమోహన్‌కు ఉద్యోగం దొరక్క ఆ కుటుంబం బాధలు పడుతుంది. చివరికి సుహాసినికి ఉద్యోగం దొరకడంతో వాళ్ళ కథ సుఖాంతమవుతుంది. ప్రతి ఉద్యోగం చేయడంవల్ల కుమారి పాత్రలో

—తరువాయి 10 వ పేజీలో



ప్రతి మిక్సరుతో
రూ. 22/- విలువకలిగిన
స్టెయిన్‌లెస్ స్టీలు బాక్సు
ఉచితం
-నెల్లూరు జిల్లా స్టాకిస్టులు-
సాయినాథ్ అండ్ కంపెని
ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోన్: 5078

FREE!
This VEELINE POLYPROPYLENE WATER FILTER (15 litres)
worth Rs. 260/-


with unique vitreous enamelled hot water container.
When you buy a VEELINE WATER HEATER (25, 50 or 70 litres)
OFFER EXTENDED Upto Feb. 28, 1983
For details contact
REDDY & REDDY
TRUNK ROAD, NELLORE (A. P.)
Phones Off: 3666 Res: 5001

అందమైన దృఢమైన
బీరువాలకు



డీలర్స్:
రావ్ అండ్ రామ్
నెం. 4, ఎ. సి. బిల్డింగ్స్,
ట్రంకురోడ్డు-ఫోన్ 4497 నెల్లూరు.

మావద్ద
ఎక్సైడ్ బ్యాటరీలు, ఆఫీసు ఫర్నిచర్స్, వడారు ఫోల్డింగ్ మంచములు వైరుమంచములు మరియు "అల్లారామ్" బీరువాలు, హెరాల్ పేల్ గాను రిటైలుగాను లభించును.

నెల్లూరు డి॥ము॥ కోర్టులో
B.P. 111/82 O.S. 262/78

పసర్వతి వెంకటరంగప్రసాద్ వగైరాలు
-పిటిషనర్లు

1. మువిరెడ్డి వీరారెడ్డి
2. మువిరెడ్డి పిచ్చిరెడ్డి
సా॥ కూమిరిపూరు, నెల్లూరు తాలూకా
అనువారికి నోటీసు.

పై నెంబరు పిటీషనర్లు మీకొలాలు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తికి కోరి యుండుట మీరుగలందులకు పై తేదీ 19-2-83వ తేదీ పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలెను

-ఎస్. వి. శర్మ
పి. పె. అడ్వకేటు

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
E. P. 101/82
O. S. No. 2383/80

గూడలి కమలమ్మ -వాది
వెలగల్లి మల్పారెడ్డి -ప్రతివాది

యీ డిక్రీ దాఖలు ప్రతివాదికి చెందిన ఈ క్రింద వుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వద్ద తే 22-3-83వ పగలు 12 గం. మొదలు 5 గంటల లోపల బహిరంగ యేలం వేయబడును

-షెడ్యూలు-

నెల్లూరుజిల్లా గూడూరు సబ్ డివిజను లో చేరిన మనుబోలుగ్రామములో మెట్టభూములు

1) పి. 193వ పట్టా సర్వే నెం. 434/1
ఎ. 0.66 కు 0.264 హె.
అమితా క్రయం 3000/-లు
వాది క్రయం రూ. 800/-లు

2) ,, సర్వే నెం. 434/2
ఎ. 0-10 కు 40 హె.
అమితా క్రయం రూ. 500/-లు
వాది క్రయం రూ. 150/-లు

3 ఎ 0-02 కు 0.008 హె.
అమితా క్రయం రూ. 200/-లు
వాది క్రయం రూ 80/-లు

యీ ఆస్తిని A D B నుండి 28-9-79 గం ఋణముగా పొంది రూ. 100/-లు 10 1/2 వడ్డీకి తాకట్టు యుంచుచేయబడును.

-అల్లాడి కృష్ణస్వామి
వాది అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

ఢిల్లీలో

ఢిల్లీలో వి జే. పి
ఇల్లాగా ర్యాలీగాని ఏర్పడుతేల్తా,
పుల్లాపెట్టే కాంగ్రెసు
కల్లువదాసోళ్లు డీపినిక్కో టాటా!

కాంగ్రెసుపార్టీ కావాలనుకుంటే,
పెన్సిల్ పు గాంధీ పట్టాలనిలే
గానిదేది? అమె కనిపెట్టపోతుంట్టి
శాఖలగంవట్టు తప్పునట్టి!

ఢిల్లీ ముఖ్యపార్టీ కన్నబిడ్డిండ్ల
గాలిముసుకు, చెయ్యిగాంగి గిరెకు
చేటులేసి వ్యవ్లలోటు తీర్చేసింది
మల్ప కొంతవరకు మాపునుండి!

నారబోసి పెంచినాడు మోహనదాస
గాంధి, నెహ్రూ సాదుగట్టి నీరు
వేసిపోసినాడు ఫేంపక కాంగ్రెసు
వటవృక్షమును హాస్పి వదలుగాడు!

ఆంధ్ర సాహిత్య అకాడమి

ఏలినాడు పెద్దకాలమ్ము గోపాల
రెడ్డి యూపి ఎంటోదొడ్డపేరు,
లెను అవమానము, రేడ్యోను పిలిచాను
అర్ధ సత్రికల్లా వసైవటిడ!

ఆ సిహ్హాసనంలో మా
రామానుజరావు ఆయెరచి సారధి, యిం
కే గాంచిట యూ కవులకు
సద్భాగ్య! యికలేనిడోక నిర్ముండాలా!

పాపన్న

పాపిరెడ్డిగారు పదవాల, కోలొల్పి
దీర్ఘసూత్రుడాడు స్వార్థపరుడు,
వట్టిమాటలనేమొ వాదోపవాదాలు
ఆ నవనాళ్ల కవులకవసరంబులు,

అందరు స్వార్థపరాయణు
లందరు అవినీతిపరులె అనిందుర్యాలో,
ఎందరతోలా లేవ్ఫెత్తా
వెందుకు పాపన్న! మంతా నెమొర్ధన్నా?

భీమన్న జవాబు

(4 పేజి తరువాయి)

ఈనాడు కేవలం ఆయా రాజకీయపార్టీలు ముఖ్యంగా అధికారపార్టీవారి హంగు దారులతో రాజకీయ కృతఘ్నులతో నిండిఉన్నదిఅంటే, దాని వ్యక్తిత్వాన్ని పోగొట్టుకొన్నదన్నమాట. దాని ఉనికికి గల అర్హతనే పోగొట్టుకున్నదన్నమాట బ్రహ్మరాక్షసిగా మారిన అపాయకవాన్ని పూర్చిపెట్టడమే శ్రేయస్కరం. అకాడెమీ అరాజక వేదిక కొత్తకలో పరివర్తన రద్దు వ్యతిరేకిమా మట్లాడిన సంద్భ వెరు. ఇంటి పడిన ఎలుకల్ని తోల్యాలంటాలంటే ఇంటికే తగలబెట్టి కొత్త ఇల్లు కట్టుకోవడం తప్పుకపోతే, అందుకు నా అభ్యంతరం ఏమీలేదు. అయితే ఆ కొత్తఇంటికి ఎక్కి ఎలుకలు పట్టవని గ్యారంటీ ఏమిటి? కనుక, ఎలుకలను నిర్మూలించడమే మంచిదనేది నా అభిప్రాయం.

నేను గవర్నరుచేత నామినేట్ చేయబడినవాడను కనుక నాది గవర్నరుపార్టీ. గవర్నరు ఏ పార్టీని అధికారపీఠ మీద కూర్చోపెడితే ఆ పార్టీని బలపర్చడం నా ధర్మం. ఇంతకాలమూ ఒకే పార్టీ అధికారంలో వుండటంవల్ల ఈ ధర్మసూక్ష్మం బయటపడ రాలేదు. గుజరాతీ కాంగ్రెస్ ముఖ్యమంత్రికిగాని, మరియే అభిమానంకిగాని నాగురించి తెలియనిదేమీ లేదు. ముఖ్యమంత్రి చెన్నారెడ్డికి మాత్రమే తెలుసు, నిజమే. నాగురించి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి కంటే తెలుసు, అంతకుముందు ముఖ్యమంత్రులుగా వున్న కాసు బ్రహ్మానందరెడ్డికి, పి. వి. నరసింహారావుకు, జలగం వెంగళరావుకుకూడా అంతే తెలిసి వుంటాలికదా? మరి వాళ్ళెవరూ నన్ను ప్రోత్సాహించలేదేమ? గతంలో జలగం వెంకళరావు తర్వాత, ఎన్నికైన్న రాజకీయంగా ప్రోత్సహించినవారు చెన్నారెడ్డి, నేను రాజకీయంగా చెన్నారెడ్డికి లాయల్‌గావుండాలి. ఇప్పుడు చెన్నారెడ్డి కాంగ్రెస్ (ఐ)లో లేడుకదా? నేనుమాత్రం ఎందుకుండాలి? అని చింతించింది.

కవులని ప్రజాశక్తి అన్నారు మీరు. ఇది కవికులాన్ని అవమానించడం. మన కవులందరూ ఏదో ఒక ప్రభువును (రాజునో, జమీందారునో) ఆశ్రయించినవాళ్ళే. ప్రత్యేకకవులు, ప్రేమకవులు, దేశభక్తి కవులుకూడా ప్రత్యేతిహో. ప్రియురాలినో వ్యదేశాన్నో దైవంగా ఆరాధించిన వాళ్ళే అభ్యుదయ కవులకు, విప్లవ కవులకుకూడా వాళ్ళ లక్ష్యంపట్ల ఆరాధనవుంది. ఆరాధనాదేశం కళగాని, కవితగాని పుట్టవు. ఈ సత్యం మీకు తెలియనిదికాదు. ఏది ఏమైనా నిధారణ మానవుడివలెనే వంశపారంపర్యంగా పొగడ వచ్చు, తెగడవచ్చు, ఇట్టాంటిదా అనేది ఆత్మాదికి చెందేదికాదు. ఈ తత్వాన్ని గుర్తిస్తే శివారెడ్డిగారు అలా అనరు.

ఇక నా సంగతి నేను ఎవరినయినా పొగిడినా, తెగిడినా అందుకు తగిన హేతువుంటుంది, సందర్భ వుంటుంది. కాదని మీరంటే ఉదాహరణలు చూప గలిగితే, అందుకు తృప్తికరమైన జవాబు నేను చెప్పలేకపోతే మీరు వేసే ఏ శిక్షకైనా తల ఒగ్గగలను.

మీకు తెలుసు, నేను ఏ పార్టీలో వున్నా ఎంతమందిని పొగిడినా, ఎన్ని మంచి సూచనలుచేసినా, ఈ బడిక్కైలోనూ, జరిగిన అభ్యుదయం ఏమైనా ఉన్నదా? నాకు పదిసైనల ప్రమోషనుమైనా ఎవరైనా కలిగించారా? నా సూచనలలో ఒకటైనా అధికారపార్టీ అమలుపరిచిందా? దశాబ్దాలుగా పాలాంటి ప్రముఖనభ్యుడి హెచ్చరికలుకూడా అరణ్యరోదనమే అయి పోయాయి; దీనికి ఈ నంవత్సు ఎందుకు? కౌన్సిల్‌లో నేను చేసిన వాగ్దానాలుగాని, ఉపన్యాసాలుగాని, హేతుబద్ధమైనవేనని, అంటారో ఉపాధ్యాయులు ఎంతా లేదని కాళిదాసు, శ్రీనాథుడూ మొదలైన కవులవలె నా ప్రయోజనం కోసం చేసినవికావని, నాకవి సాహిత్య చరిత్రతో పరిశీలిస్తే మీకే తెలుస్తుంది.

మరొక విషయం ఇందు వరలో ముఖ్యమంత్రి అంజయ్య గారుచేసిన వాగ్దానం, ఇచ్చిన అస్యూరెన్సు అమలు జరిగిందా? ఇంతకీ హరిజనుల సాంస్కృతిక వికాసంకోసం, కళాసాహిత్యాల ఉన్నతి తత్వంకోసం ఇంతకాలంగా మన ప్రభుత్వం చేసిందేమిటో చెప్పగలరా? నేను ఒకే ఒక సూచన చేశాను: ఎందుకు అది అమలుపరచలేదు? పాలకవర్గం? మన 20 సూత్రాల ప్రణాళికలో హరిజనులకి సంబంధించిన ఒక్క సూత్రానికైనా కార్యరూపనిచ్చినా కేవలం చూపగలరా, హరిజనులకోసం ఖర్చు చేస్తున్నామన్న కోట్లకొలది సైనలు ఎక్కడ ఎమై పోతు న్నాయో రుజువులివ్వగలరా?

తెలుగుదేశంతో ఏ దేశంలో సిన్మాలో కూడ క్లిష్టమైన ఏటి పరిస్థితిలో కూడా, కమీషన్ ప్రచార విరామంలోను జవాలంటి, మీలాంటి సాహిత్యం మేధావులను మనపార్టీ పెద్దలు సంప్రదించడం జరిగిందా? మీ సంగతేమోగాని, రాజధానిలోవేస్తున్న నన్ను సంప్రదించిన వారు కూడా లేరంటే ఏమనుకోవాలి? రాజకీయ రంగంలో అందరూ అవినీతిపరులే పరిశ్రమలే, మనమెంత? మన యోగ్యత వారిత్వమెంత? రాష్ట్రానికి ప్రజలిస్తున్న కోట్ల రూపాయల ఆదాయంలో మొత్తమంతా అధికారులూ, కంట్రాక్టర్లూ, ప్రజా ప్రతినిధులూ తినేయవచ్చు ప్రజల హింసకు వ్యతిరేకంగా వినిపించేటి, జాతీయోద్యమ విధానికి మూలకారకులైన కవులకూ, కళాకారులకూ అందులో కొద్దిపాటి భాగమైనా, కళలను పెంచిపోషించే విధంగా సన్మానాలు అందేటట్లు చూడటం ధర్మంకాదా? ఈ విషయంలో అంజయ్యగారి ఆదర్శం గొప్పది. ప్రజలూ, పాలకులూ, జాతి ఆత్మ విధ్వంసకులు కాకుండుగాక అని కోరడం తప్పా?

మనిషికో చరిత్ర

(9 వ పేజీ తరువాయి)

వుండాల్సివస్తుంది: ధరలు ఆకాశానికి ఎత్తేయ్యాల్సివస్తుంది (పంతోమంగా సే!). చివరికామె ఉద్యోగం మానెయ్యడంతో కథ కంచికి వెళ్తుంది. ఈ రెండు కథల్లో దర్శకుడి భావం ఏమిటో తెలియదు. పిల్లలు కలిగినంతదాకా ఆడవాళ్లు ఉద్యోగాలు చేయవచ్చు; తర్వాత మానేసి ఇల్లాలై చూసుకోవచ్చు- అనేనా?

ప్రోతే మారుతీరావు కుటుంబగాథ గింజమైన మధ్యతరగతి కుటుంబం కథ. పరభాగ్యోపజీవిఅయిన తండ్రిలో మార్పు వచ్చేందుకు జ్ఞానోదయ సన్నివేశంలో నాటకీయత వుండాల్సినంత సహజంగానే వుంది. మారుతీరావు అన్నపూర్ణ చక్కగా నటించారు. సుహాసిని ముచ్చటైన లావణ్యంతో సహజంగా నటించింది.

మధ్యతరగతి కుటుంబాలలోని నిషా దాన్ని ఈ చిత్రం పూర్తిగా అందించలేక పోయినా, పూర్తిగా మనకు పనికిరాలేము. అంతవరకైనా దీన్ని ఎంతో కొంత చిత్రంగా అభినందించవచ్చు.

-గోరా

ముద్దుల మొగుడు

(9 వ పేజీ తరువాయి)

కథలో లోపాలెన్నో వున్నాయి. అందులో ఒకటి "ముద్దుల మొగుడు" ఎందుకేస్తున్నారు, ఎట్లా సంపాదిస్తున్నారు అన్నది ప్రేక్షకులకు తెలియకపోవడం - టైటిలు చెప్పటే అంతేంటయింది. సంభాషణల్లో ఎక్కడా పసలేదు. ఫోటోగ్రఫీగురించి చెప్పుకోవడం కిందేమీలేదు. పాలూరి రాజేశ్వరరావు సంగీతంలో "ఎంత వింత ప్రేమయింది" పాటమాత్రం బాగుంది. "రండి-రారండి" "వచ్చిండి-వచ్చిండి" అని నాగేశ్వరరావు చేసిన నృత్యాలు వెకిలిగా చౌకబారుగా వెగటుపుట్టించేట్లు వున్నాయి. క్లైమాక్స్ బర్వాలేదు.

మొత్తంమీద గతంలో అనేక హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన కె.ఎస్. ప్రకాశరావు ప్రతిభ ఈ చిత్రంలో పూర్తిగా దిగజారిపోవడం విచారకరం.

సినిమా

(9 వ పేజీ తరువాయి)

ఉంటుంది. ఈ 'హిపోక్రసీ'ని కొంతమంది 'లౌక్యం'గా భావిస్తుంటారు కూడా. అలాంటి లౌక్యంగాని, 'హిపోక్రసీ' గాని లేని మనుషుల సినిమా పరిశ్రమలో అరుదు. ఆ అరుదైనవారిలో పసర్లు అధినేత కృష్ణంరాజు ఒకరు!

అనవ మనసులో ఉన్నది ఇచ్చి తంగా చెప్పేస్తారు. చేసమాలకు, 'హాస్య క్రెస్'కి అయిన ఒకరు అయిన చిత్రాన్ని నిర్మించాలనికే గాం ఉంటి. నటుడు ఐనటే గా అయిన చిత్రాలను చూడాము. 'నా చిత్రాల్లో సెక్స్ ఉండదు నాకుగాని దాన్ని కూడా పిల్లాపాపలతో కూచోనిగానే చిత్రంలో చూపిస్తాను. మంచిసెక్స్ ఉంటుంది కాని దాన్ని వలగ సెక్స్ అనలేం. ఏదీ మితిమీరకుండా ఉంటుంది' అన్నారాయన ఒకసారి ముచ్చటిస్తుంటగా.

ఆయన నిర్మించిన చిత్రాల్లో పేరు ప్రఖ్యాతులు పొందింది 'త్యాగయ్య'. దాన్నిగురించి ఆయన ఒకసారి మాట్లాడుతూ 'త్యాగయ్యను గురించి నాకు అంతగా తెలీదు. త్యాగయ్య భక్తిపారవశ్యం నాకు పెద్దగా అంటలేదు, కాని ఆ పజి చిత్రం చూస్తే ఆకనొక సోమరిపోతు లాగ కని పించారు. ఆయనకాని ఆయన మీద వచ్చిన చిత్రాన్ని నిర్మించేందుకు పురికొల్పింది ఆ తర్వాత దాని కథాకమామీషు అంతా ముళ్ళపూడి రమణ, బాపులకు అప్పగించాను: వారిపనిలో నేను జోక్యం కల్పించుకోలేదు. ఆ ఇద్దరూకూడా ఒక మంచి చిత్రాన్ని అందించాలనే అనుకున్నారు. కాని ఆర్థికంగా నష్టపోయాము. 'నాలుగుస్తంభాలాట' చిత్రం తర్వాత ఆ నష్టాన్ని కొంతవరకు పూడ్చుకోగలిగాను' అన్నారు.

ఇంత నిష్కర్షంగా తనలోని భావాలను చెప్పేవారు బాలకృష్ణ. ఇప్పుడాయన 'రాజా రాణీ జాకీ' అనే చిత్రాన్ని సి గీతం శ్రీనివాసరావు దర్శకత్వాన నిర్మిస్తున్నారు.

పంచాంగం

అధిక పాల్గుణమాసము
ఫిబ్రవరి 13 వ తేదీ మొదలు మార్చి 14 వ తేదీ వరకు అధిక పాల్గుణమాసం
ఫలములు
మాసె. ధాన్యం ధరలు పెరుగును.
ఫిబ్రవరి తిథులు
12 శని అమావాస్య తె. 4-50 గం వ.
13 ఆది ఇధిక ఫాల్గుణ శుద్ధ పాడ్యమి పూర్తి.
14 సోమ విదియ పూర్తి
15 మంగళ విదియ ఉ. 7-32 గం. వ.
16 బుధ తదియ ఉ. 8-33 గం. వ.
17 గురు చవితి ప. 9-04 గం. వ.
18 శుక్ర పంచమి ఉ. 8-53 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి



Available at
బాబు ఎలక్ట్రానిక్స్
కావలివీధి-నెల్లూరు
ఫోన్ : 4212

జి. ప. అవిశ్వాసం

(5 పేజి తరువాత)

ప్రస్తుత వైస్ ఛైర్మన్ శ్రీ గంగవరపు తిరుపతి నాయుడు రాజీనామా ఇచ్చారట.

9 వ తేది కూడా పెద్దమనుషుల(?). బాల వెన్నయ్య అభ్యర్థిత్వం శ్రీ వెంకటాచలపతి రెడ్డికి బొత్తిగా ఇష్టంలేదని, అందువల్ల అనాటి సమావేశం రక్తవస్త్రంరెడ్డి వింజమూరు ఆయన రాలేదని అనుకున్నారు. వింజమూరుకు పోకపోయినంతవరకు గాని ఆయన సమ్మతి తెలపరాదా వలసరెడ్డి వారు బాలవెన్నయ్య అభ్యర్థిత్వానికి అంగీకరించి వుండాలని మేమనుకోము. అసలు మొదటనుండి బాలవెన్నయ్య అభ్యర్థిత్వం ముఖ్యమంత్రి రామారావు నుండి ఆదేశరూపంలో వచ్చిందని; శ్రీనివాసులురెడ్డికి మంత్రిత్వం వుండిగాబట్టి, జి. ప. తో అనంతవారిని తృప్తి పరచడానికి ముఖ్యమంత్రి ఈ విధంగా చేశారని అన్నారు. ఎట్లా తేలేమి ఇపుడల్లాంటివాడు వదవుతను సమగ్రంగా వింటున్నారు.

సి.పి.ఐ. మెజారిటీ అర్జినెస్సు వచ్చిన నన్నాడే ఓబేపల్లి దిగిపోక తప్పదనేది నిర్ణయమైపోయింది. అర్జినెస్సును సవాల్ చేస్తూ ఓబేపల్లి హైకోర్టులో రిట్ వేస్తున్నారని, దాని పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని అంటున్నారు. రిట్ గాని అనుకూలం కాకపోతే ఓబేపల్లి రాజీనామా చేస్తారనుకుంటాము. అప్పుడు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనక్కర కాకుండా, కొత్త ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు జరుగుతుంది.

స్థాయిసంఘాలు

స్థాయీసంఘాలకు బాలెన్సు పద్ధతిలో కొందరు స్థానాల నిర్ణయంలో సమస్య కూడా 8 వ తేదీ జరగవలసిన సర్వసభ్య సమావేశం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినతర్వాత జరిగిన తొలి సమావేశం ఇది. ఓబేపల్లి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన మంత్రి శ్రీనివాసులురెడ్డి నోరు మెదపకుండా, సగసభ్యులు చిందిస్తూ వేదిక అలంకరించారు.

ఎన్నిక వేరే ఏమీలేదు. పేరు చెప్పడం ప్రాసుకోవడం తప్ప! ఈ సమావేశానికి సంబంధించి రెండు కూడా విశేషాలు: కొత్త గౌరవసభ్యుల సుకావస్తేనికి ఓబేపల్లి గారు మైత్రంలో కొత్తగా ఎర్రి బల్లలను అమర్చిపెట్టారు. రెండవది— సమితి ఎన్నికలనుంచి అర్హత స్థాయి సంఘంలో సభ్యత్వంకోసం కిరణులెవరు కృష్ణారెడ్డి చంద్రశేఖరరెడ్డి ఇష్టాన్ని ఆమోదించారు. మూడవది— శ్రీనివాసులురెడ్డి, వెంకయ్యనాయుడుగార్లకు ప్రియతములైన పత్రికా విలేకరులు సభావేదికలో పుభివాస(?) అలంకరించారు. ఇవీ విశేషాలు; తక్కినదంతా హడావిడా కార్యక్రమమే! అయా స్థాయిసంఘాలు, కొత్తగా ఎన్నికైన సభ్యులు—

మొదటి స్థాయీసంఘం: నాయుడుపేట ఎం. ఎల్. ఎ. ప్రకాశం, మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి, రాపూరు ఎం. ఎల్. ఎ. ఆదినారాయణరెడ్డి, కావలి ఎం. ఎల్. ఎ. వెంగళరావు.

రెండవ సంఘం: ఉదయగిరి ఎం. ఎల్. ఎ. వెంకయ్యనాయుడు, నెల్లూరు ఎం. ఎల్. ఎ. ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి ఎం. ఎల్. ఎ. చెన్నా రెడ్డి పెంచలరెడ్డి.

మూడవసంఘం: మూడుకాళీలుండగా, గూడూరు ఎం. ఎల్. ఎ. జోగి సుబ్బయ్యతో ఒకటిభర్తీచేసి, రెండు ఖాళీగా పెట్టారు. ఐదవ సంఘంలో ఒకటి ఎం.పి. పుచ్చలపల్లి పెంచలయ్యకు ఒకటి, ఎం. ఎల్. సి. రంగారెడ్డికి ఒకటి కట్టాయి ఇవ్వలేదారు.

నాల్గవ సంఘం: ఆనం వెంకటరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి.

ఐదవ సంఘం: నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి.

సమావేశంవిధులో పీక్కోలు పరామర్శ ఏదుగా రాజీనా చేస్తారని కాగా బెస్ట్ల టీ వింపకం చేయించారు.

అనవాజీ

(3 వ పేజీ తరువాత)

ప్రోత్సాహకరమైనది కాదు. ఫ్యాక్టరీ కొంత నష్టం రెక్ ఫ్యాక్టరీలో విధించండి: ధాన్యం స్వేచ్ఛగా లయ లకు తీసుకుపోవడానికి అనుమతివ్వండి. అందువల్ల రైతు బాగు పడతారు; ప్రభుత్వానికీ ఆదాయం వస్తుంది. రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వనున్న కొత్త ప్రభుత్వం ధాన్యం రవాణా విషయంలో ఈపద్ధతిని అనుసరించవలసినదే తనహామీని నెరవేర్చుకోలేదు.

మొలగనూరు—టి. వెంకటకృష్ణారెడ్డి

జీతాలు చాలవు—మందులు చాలవు!

గ్రామీణ ఆయుర్వేద వైద్యశాలల్లో పనిచేస్తున్న ఆయుర్వేద డాక్టర్లు సంతసించనిగా వాలుకు ప్రభుత్వం చాలా తక్కువ జీతాలిస్తూంది. పైగా వైద్యశాలలకు తగినన్ని మందులుకూడా సరఫరా చేయడం లేదు. అందువల్ల గ్రామీణప్రజలకు ఆ వైద్యశాలలు వైద్యసౌకర్యం అందజేయకుండా విఫలమవుతున్నాయి.

1974 నాటి పేరివిజన్ కమీషన్ రిపోర్టులో అప్పటి టైమ్ స్కేలు ప్రకారం వెద్యులకు కనీసం రూ 290-450 స్కేలు ఇవ్వాలని సిఫారసు చేశారు. కాని ఎందువల్లనో యింతవరకు సిబ్బందికి టైమ్ స్కేల్ ఇవ్వడం జరగలేదు. పెరిగిన టైమ్ స్కేల్ కాని, గ్రాట్యుటీ వగైరా సౌకర్యాలుగానీ ఏమీలేవు.

గ్రామీణ ఆయుర్వేద వైద్యశాలలు ప్రజలకు ఉపయోగకరంగా వుండాలంటే, వాటిలో పనిచేసే సిబ్బంది జీవన పరిస్థితులు మెరుగుపర్చడానికి, వైద్యశాలలకు తగినంతగా మందులు సరఫరా చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి.

వరికుంటపాడు టి. చంద్రశేఖరశర్మ

ఎంతకాలం ఈ నిరీక్షణ?

వి. ఆర్. కాలేజీలో విద్యార్థులసంఖ్య విపరీతంగా పెరిగిపోవడంవల్ల, లెక్చరర్ల కొరత ఏర్పడింది; ఆ కొరత తీర్చడానికి పార్ట్ టైమ్ లెక్చరర్లను నియమించుకోవచ్చునని ప్రభుత్వం అనుమతించింది. అవిధంగా ఐదేండ్ల రెండుమూడేళ్ళలో వి. ఆర్. కాలేజీలో దాదాపు అన్ని సబ్జెక్టుల్లో 60 మందికి పైగా పార్టుటైమ్ లెక్చరర్లను నియమించారు.

పోస్టుగ్రాడ్యుయేట్లయివుండీ, పార్ట్ టైం ఉద్యోగాలు చేయడానికి సిద్ధపడ్డారంటే, ఏనాటికైనా తమకు పర్మినెంటు ఉద్యోగాలు వస్తాయనే ఆశ వారిలోవుంది. ఇట్లా పార్టుటైం వుద్యోగాలలో వున్న లెక్చరర్లు రాష్ట్రం మొత్తంమీద దాదాపు 1500 మందికిపైగా వున్నారు. వీరందరూ అనిశ్చిత పరిస్థితుల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. గౌ॥ ఎన్టీఆర్ ప్రభుత్వం ప్రాంతీయాధ్యక్షులను వ్యవస్థ (?) లోని కళాశాలలను తన అధీనంలోకి తీసుకొంటానని చెబుతూంది; విద్యారంగంలో ఎన్నో మార్పులు చేస్తానని చెబుతూంది. విద్యారంగానికి సంబంధించి ముందు, అధ్యాపకుల స్థితిగతులను దారుపర్చకం జరగాలి. పార్టుటైం లెక్చరర్ల సంఖ్య మొంత పెరగకముందే, వారిసమస్యకు సమంజస పరిష్కారమార్గాన్ని అన్వేషించడం వలన అది విందుకుంటుంది. ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు ఈ విషయమై ఆలోచించగలరని ఆశిస్తున్నాము.

సికింద్రాబాద్ —ఎస్. శ్రీనివాసశర్మ

కసుమూరు

(5 వ పేజీ తరువాత)

వస్తుందా అనిపిస్తుంది. కానీ దర్గాను నిర్వహిస్తున్న ముజావర్లు లెక్కల్లో ఆదాయం చాలా స్వల్పంగా చూపిస్తున్నారట. రోజుకు పదిపన్నెండురూపాయలు వస్తున్నట్లు చెప్పారట; రద్దీ ఎక్కువ వున్న రోజుల్లో రు. 98 లు వచ్చినట్లు రాస్తారట. రు. 100 లు వస్తే పన్నుకు ఎక్కువభాగం చెల్లించాల్సి వుంటుంది కాబట్టి, జాగ్రత్తగా రు 98 లే చూపుతున్నారట. మొన్న మంత్రి ఒక గుంటసేపు కూర్చోలు అక్కడ వుంటె హుండీలో రు 42 లు పడ్డాయట.

మరి రోజంతా వందేమి, ఏ ఐదారు వందలైనా వసూలు కావచ్చు ఉరుసు రోజుల్లో అది వేలల్లో వుంటున్నా ముజావర్లంతే పూజారులన్నమాట. వారికి దర్గా నిర్వహణ బాధ్యతలతో పాటు, ఆదాయంలో కొంతభాగం పొందే హక్కు కూడా వుంది. కసుమూరులో ముజావరు కుటుంబాలు దాదాపు 30 దాకా వున్నాయట; అన్నీ దర్గా ఆదాయం మీదనే బ్రతుకుతున్నాయట.

దర్గాపరిస్థితి దారుణంగా వుంది. యాత్రికులకు కనీస సౌకర్యాలు రావాలేదు. ముజావర్ల దృష్టి ఎంతసేపూ హుండీమీదనేకానీ, దర్గా బాగుమీద వున్నట్టులేదు. దర్గాను ఎన్డోమెంట్ వశ్యం చేయించవచ్చు, కానీ అందుకు ముజావర్లు అంగీకరించరట. ఒకవేళ ఎవరైనా ఎన్డో అధికారులు వెళ్తే, ముజావర్లు వాళ్ళను లోపలకు రానివ్వక వారా గొడవా చేస్తారట.

ఈ దర్గా వ్యవహారాలను చూడ్డానికి స్థానిక కావవనదుడు, సమితి అధ్యక్షులతో ఒక కమిటీ నియమించదలచామని; హైదరాబాదు వెళ్ళిన తర్వాత నిర్ణయం చేస్తామని మంత్రి అన్నారు.

అన్నాసముద్రంపేట దర్గాలోకూడా జమాఖర్చులలెక్కలు తప్పేలేదట. హుండీలో రు 140 లు వున్నాయట. ఈ దర్గాల్ని వ్యవహారం బాగుంటదని మంత్రి గారన్నారు కానీ, నిజానికి ఇది కూడా అంతంతమాత్రంగానే వుంది. దర్గాకు బోలెడన్ని ఆస్తిపాస్తులున్నాయి, దబ్బు దండిగానే వుండాలి. ఐతే అవి ఎక్కడున్నాయో ఎవరికీ అంతుబట్టదట. అదీ సంగతి!

పోతే, మంత్రిదిగుర్బి ఒక్కమాట. నెల్లూరులో కొందరు వస్తాదులు అయనకు పెద్ద విందుచేయాలనుకొన్నారట ఐతే ఆయన విందులుగింపులు వద్దన్నాడట: అది తమ నాయకుని ఆదేశమన్నారట. భేష్! నువ్వేల్లా మంత్రిమిహడాకు ఒద్దన్నాన్ని పాటి ఎపంటే, జిల్లాలో యింత దర్పనెక్కిపుందేనాడు కాదుగదా!

ఆఫీసుకు బిల్డింగు కావలయును

కనీసము 5000 చ. అడుగులు కార్పెట్ ఏరియా గల బిల్డింగు అన్ని హంగులతో పుడ్ కార్పొరేషన్ ఆఫీసు కొరకు నెల్లూరు టౌనులో బాడుగకు కావలెను

ఆఫరు చేయువారు చ. అడుగుల రేటు లేదా పాటి రేటు ఉదహరిస్తూ పూర్తి వివరములతో 10 రోజులలో జిల్లా మేనేజరు, భారత ఆహార సంస్థ డోర్ నెం W/16/19 మన్నవతివారి అగ్రహారం, నెల్లూరు. ఫోన్ నెం. 3185 వారిని సంప్రదించవలెను.

నాయుడుపేట గ్రామ పంచాయతీ కార్యాలయము

ఆర్. ఓ. సి. నెం. 28183-ఎ1 తే 7-2-83

వేలం ప్రకటన

నాయుడుపేట గ్రామపంచాయతీకి చెందిన యీ క్రింది హక్కులను ఒక సంవత్సరము కాలమునకు సంబంధించి 25-2-83 తేది శుక్రవారం మధ్యాహ్నం 2-00 గంటలనుండి మరియు 3 సంవత్సరముల కాలమునకు సంబంధించి 26-2-83 తేది శనివారము 2-00 గంటలనుండి నాయుడుపేట గ్రామపంచాయతీ కార్యాలయమువద్ద పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచినవారు వాటికెదురుగా చూపిన స్థిరాస్తి సర్టిఫికేట్లు దాఖలుచేసి ధరావత్తులు చెల్లించి పాటలో పాల్గొనవలయును. వేలము షరతులు మిగతా వివరములు పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

(1) 1983-84 సంవత్సరమునకు అనగా 1-4-83 తేది నుండి 31-3-84 తేదీవరకు (సంవత్సర కాలమునకు) 25-2-83 తేదిన బహిరంగ వేలములో గుత్తకు ఇవ్వబడు వివరము :

వ. నెం.	పాట వివరము	దాఖలు చేయవలసిన స్థిరాస్తి సర్టిఫికేటు	చెల్లించవలసిన ధరావత్తు
1.	బస్టాండు వద్దగల కాఫీహోటలు భవనమందు భోజనం మరియు కాఫీహోటలు పెట్టి ఉపయోగించుకొను హక్కు	రూ. 15,000/-	రూ. 2000/-
2.	బస్టాండు కాఫీహోటలు భవనమునందు గల స్టాల్సునందు—		
	1) స్టాలు నెం. 1 పండ్లకొట్టు	5,000/-	400/-
	2) ,, 2 ఫ్యాన్సీ & బీడీషాపు	5,000/-	400/-
	3) ,, 3 ,,	5,000/-	400/-
	4) ,, 4 సోడాషాపు	5,000/-	400/-
3.	బస్టాండు వద్దగల బంగలిషాపు కొట్టు పందుక్షౌరశాల నిర్వహించుకొను హక్కు	2,000/-	100/-
4.	బస్టాండునందు పుస్తకముల స్టాలు (వ. వార, మాసపత్రికలు మరియు ఇతర పుస్తకములు) పెట్టి నడుపుకొనుహక్కు	2 000/-	200/-
5.	బస్టాండునందు రుసుము వసూలుచేయుహక్కు	2 000/-	200/-
6.	కూరగాయల మార్కెటునందు రుసుము వసూలుచేసుకొను హక్కు	2,000/-	100/-
7.	మాంసము మరియు చేపలమార్కెటునందు రుసుము వసూలుచేసుకొను హక్కు	2,000/-	100/-
8.	దర్గాల్ద అమీరుసాహెబ్ గంధోత్సవము సందర్భమున రోడ్డు మార్జినపై పెట్టు అంగళ్ళపై రుసుము వసూలుచేయు హక్కు	—	20/-

(2) 1983-84 నుండి 1984-85 సంవత్సరము వరకు అనగా 1-4-83 తేదినుండి 31-3-86 తేదివరకు (3 సంవత్సరముల కాలమునకు) 26-2-83 తేదిన బహిరంగ వేలములో గుత్తకివ్వబడును

వ. నెం.	పాట వివరం	దాఖలు చేయవలసిన స్థిరాస్తి సర్టిఫికేటు	చెల్లించవలసిన ధరావత్తు
1.	కూరగాయల మార్కెట్టునందు (పడమర వైపు) కట్టబడియుండు 5 రూములు ఉపయోగించుకొను హక్కు	2000/-	100/- (ప్రతి కొట్టుకు)
2.	రోడ్డువారకివద్ద కట్టబడియుండు 5 రూములు ఉపయోగించుకొను హక్కు	2000/-	100/- (ప్రతి కొట్టుకు)

యస్. వెంకటాచలం
కార్యనిర్వహణాధికారి

జిల్లా వార్తలు

(5 వ పేజి కొరవ)

కగ్గిరా గ్రామాలలో పంటలుపూర్తిగా దెబ్బతినడమేకాక, పశువులకే తాగేందుకు కూడా కరువేర్పడిందని వెన్నపరెడ్డి చంద్రశేఖర రెడ్డి రాస్తున్నాడు.

వాకాడు తాలూకాలో కల్లూరు, తిరుమూరు, దుగరాజపట్నం, వల్లాం, కగ్గిరా గ్రామాలలో పంట వేయబోదట మంచినీటి సమస్యకూడా తీవ్రంగా వుందట. చిట్టమూరు, కొత్తగుంట, ఐరూరు, కాడివేడు, తంబుగారిపాళెం, రాఘవవారిపాళెం, బయ్యవారి కండ్రిగ, మన్నెమాల గ్రామాలలో పైర్లు యాభైరోజుల క్రితమే ఎండిపోయాయట. ఇరువపాళెం, ద. అలిరి, పాటిమిట్ట గ్రామాలకు కలిపి ఒక చెరువు వుంది: దానిక్రింద దాదాపు 1500 ఎకరాలున్నాయి; పంట చిరుపొట్ట దశకు వచ్చేసరికి నీరులేక ఎండిపోతుండటం బోరింగులు వేయించుకున్నా నీరు పడలేదట. రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉంది.

ఒక ప్రాంతం, ఒకగ్రామం అని ప్రత్యేకించి చెప్పడానికిలేదు. జిల్లాలోని 15 తాలూకాల్లో 13 తాలూకాల పరిస్థితి దయనీయంగావుంది ఉదయగిరి తాలూకాలో దా... ఇంకిపోతున్నాయని; మంచినీటి కరవు ఏర్పడిందని సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి తెలియజేస్తున్నారు. ఇరుదు 62 బోర్లు మంజూరుచేస్తే, వర్షమాత్రం జరిపారు కానీ, ఇప్పటికొక్కబోరుకూడా వేసిన పాపాన పోలేదని అయనంటున్నారు. తాలూకాకు వందబోర్లయినా లేకపోతే మంచినీటి ఎద్దడిని తట్టుకోలేమని ఆయన చెప్తున్నాడు.

మెట్టతాలూకాల్లో పన్నుజనం కూలీనాలీ దొరకక దినదినగండంతో కాలం గడపాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సూళ్ళూరుపేట, నాయుడుపేట ప్రాంతాలనుంచి చాలామంది మద్రాసుకు వలసపోయారట మరి కొన్నాళ్ళు పరిస్థితులిట్లాగేవుంటే, ఈవలస మరింత ఎక్కువకావడం తప్పనిసరి. ఇన్ని గంజినీళ్ళుకూడా గతిలేకపోతే పేదవాడేమిచేస్తాడు, ఎట్లా ప్రాణాలు నిలబెట్టుకోగల్గుతాడు?

మెట్టతాలూకాల పరిస్థితి ప్రమాదకరంగా వుంది. అక్కడ వెంటనే పెద్ద యెత్తున కరువుపనులు ప్రారంభించాలి. వీదాదిక్కని అదుకోకపోతే పరిస్థితి మరి క్షీణించిపోయేట్టుంది.

ఈ పోరాటపత్తుమంచి మెట్టతాలూకాలెట్లా గట్టెక్కగలవో ఊహకైనా అందడంలేదు. ప్రభుత్వం మాత్రం డెల్టాప్రాంతానికి నీరు సరఫరా చేయడంతో తన బాధ్యత తీరిపోయిందనుకొన్నట్టుంది; మెట్టప్రాంతాలప్రజల ఆక్రందనలు చెవిని సోకుతున్నట్టులేదు. ప్రజాప్రతినిధులు కూడా ఈ విపత్కర పరిస్థితినిగూర్చి ప్రభుత్వానికి తెలియజేయడంగానీ, అందోళన వెలిబుచ్చడంగానీ జరగడంలేదు. జి. ప. అధ్యక్షునికి బేర్వాళ్ళ ఇరవై మూడా ఇరవైనాలుగా అనే 'బృహత్తర' సమస్యతోనే వారు కాలక్షేపం చేస్తున్నారు.

ఒకనాడెరుగని పరిస్థితి ఇది. ఇప్పుడు పేదవాడ్ని రైతున్ని అదుకోవకపోతేవారు కోలుకోలేని దెబ్బతింటారు.

కరెంటులేని కృష్ణాపట్నం కాలనీలు

కృష్ణాపట్నం పంచాయితీకి చెందిన పట్టపువారి కాలనీకి విద్యుచ్ఛక్తికోసం రెండేళ్ళక్రితం డెబ్బైరూపాయల డిపాజిట్ చేశారట; కాని ఇంతదాకా కరెంటు ఇవ్వలేదట. కాలనీలో 85 ఇళ్ళేకాక, పది కోళ్ళఫారాలుకూడా వున్నాయని; వాటిలో లైట్లులేకపోవడం చాలా ఇబ్బందిగా వున్నదని సర్పంచ్ శ్రీ కె. నాగభూషణం తెలియజేస్తున్నారు

పాల్ ఫ్యాక్టరీలో 40 మోటార్లుంటే, సంవత్సరం నుంచి పోల్సు లేదట. కావలి హరిజనవాడ, గోపాలపురం హరిజనవాడ, పాతి త్రిపాళెం, చేనిగా పట్టపుపాళాలకు కరెంటులేదని, ఎలక్ట్రిసిటీ అధికారులకు ఒకటిన్నర సంవత్సరంగా విన్నవించుకొంటున్నా, ఎవ్వరూ శ్రద్ధ తీసుకోవడంలేదని చెప్తున్నారని ఆయన అంటున్నారు. 40 సంవత్సరాలైతేవాలు; అవి ఒకటిన్నర సంవత్సరంగా లేవా? విచిత్రంగా వుంది!

రాపూరు కాలేజి వార్షికోత్సవం

ఈసారి రాపూరు జూనియర్ కాలేజి వార్షికోత్సవంలో విశేషం ప్రతిభావంతులైన విద్యార్థులకు లెక్చరర్లే బహుమతులివ్వడం. 4 తేదీ జరిగిన ఈవార్షికోత్సవ సభకు కాలేజిదాత శ్రీ సి. వి. కృష్ణయ్య అధ్యక్షించారు. ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎ. కోటయ్య కాలేజికి గదులకొరత ఇబ్బందిగా వుందని; స్థానికులు శ్రద్ధవహించి గదులు కట్టించేట్టు చూడాలని అన్నారు.

కామపధ్యుడు శ్రీ ఎం. ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ శ్రీ బి. పట్టాభిరామరెడ్డి గదుల విషయంలో చేయదగిన సాయం చేస్తామన్నారు. నెల్లూరు వర్ధమాన కాలేజి లెక్చరరు కుమారి ఎం. గిరిజ జనరంజకంగా ప్రసంగించింది.

లిటర్ని బహుమతి ప్రదానం-

ఇంటర్మీడియెట్‌లో ఎక్కువమార్కులు తెచ్చుకున్నవిద్యార్థికి లెక్చరర్ శ్రీ... రు 150 లవిలువచేసే పుస్తకాలిచ్చారు. 10 తరగతిలో ఎక్కువమార్కులువచ్చిన వి. విజయలక్ష్మి, మల్లికార్జునశర్మలకు టీచరు శ్రీ దేవిద్ తన తండ్రి పేర రు 116 లు; 7 తరగతిలో నాగి రెడ్డి ఉషకు శ్రీ మాతంపాటి వెంకటేశ్వర్లు బహుమతి యిచ్చారు.

ఒకప్పుడు ఈ కాలేజి క్రమశిక్షణారాహిత్యానికి పెట్టిందిపేరు. శ్రీ కోటయ్య ప్రిన్సిపాలుగా వచ్చినతర్వాత కాలేజి బాగుపడింది; క్రమశిక్షణ అలవర్చుకొంది.

వెంబులూరు శివరాత్రికి కోర్టుస్టే!

వెంకటగిరి తాలూకా వెంబులూరులో ఈ సంవత్సరం శివరాత్రి ఉత్సవాలు జరపకూడదంటూ వెంకటగిరి ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ కె. సూర్యనారాయణ ఇంజెక్షన్ ఉత్తర్వు యిచ్చారు.

ప్రతిఏడూ వెంబులూరులో శివరాత్రి ఉత్సవాలు వేడుకగా జరుగుతుండేవి; చుట్టుపక్కల గ్రామాలన్నీ ఆ వేడుకలో పాల్గొనేవి. ప్రజలు చందాలు వేసుకొని ఉత్సవం జరిపేవారట. కాని ఇరుదు గ్రామస్థుల కారణంగా ఉత్సవంలో గొడవలు జరిగాయట: గొడవలకు కారణమైన కొందర్ని అరెస్టుచేసి, కేసుపెట్టారుకూడా. అది కోర్టులో విచారణలో వుందట. అందువల్లే ఈ సంవత్సరం సత్ఫ్ఫ కోర్టు ప్రకారం ఈ ఉత్సవం జరపాలని కొంతమంది ప్రయత్నించారట.

ఐతే సర్పంచ్ శ్రీ వల్లాప్రగడ పెదనరసనాయుడు గ్రామంలో దవ్వులురాకుండా జరిగే ప్రమాదముందనే కారణంతో కోర్టుకుపోయి స్టే తెచ్చారు.

చివరా శివరాత్రి ఉత్సవాల్లోకూడా రాజకీయకక్షలేమిటి? ఎంత అసహ్యంగా వుంది ఈ వ్యవహారం!

ఉదయగిరి గృహవసతికం- అడుగడుగునా మార్పులు!

ఉదయగిరి సమితి ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించదలచిన 303 గృహాలు యింతదాకా ఒక రూపానికి రాలేదని; పథకం అడుగడుగునా మార్పులు చెందడంవల్లనే ఈ ఆలస్యం జరుగుతూందని అధ్యక్షుడు శ్రీ ఎం.వి. నారాయణరెడ్డి అంటున్నారు.

మొదట ఒక్కొంటికీ ఈ పథకాన్ని మంజూరుచేశారు: అప్పుడు ఒక్కొక్క యింటు నాలుగువేల రూపాయలన్నారు. ఇంటికి స్లాబ్ వెయ్యాలని అన్నారు. తర్వాత స్లాబ్‌కాదు, రేకులు వెయ్యాలన్నారు. కొన్నాళ్ళకు అదీకాదు, మంగుళూరు పెంకులు వెయ్యాలన్నారు. తరువాత రెండునెలల తర్వాత మొత్తం పథకాన్నే మార్చేసి, ఒక్కొక్క యిల్లు ఐదేసి వేలన్నారు ఇట్లా రోజుకొక ఉత్తర్వు రావడంతో అంతాగందరగోళంగా తయారైందని నారాయణరెడ్డి అంటున్నారు

ఉదయగిరి ప్రాంతంలో మే, జూలై నెలలసందర్భ పెనుగాలులు వీస్తాయని; ఆ గాలికి రేకులు, పెంకులు అయితే ఎగిరిపోతాయని: కాంక్రీటు సిమెంటు స్లాబ్ వేయడమే మంచిదని అయనంటున్నారు స్లాబ్ కూలిపోదని గ్యారంటీ ఏముందండి నారాయణరెడ్డిగారూ!

కావలి ఆదర్శం

కావలి శ్రీ బెజవాడ వీరప్రసాదరావు తన కుమారుడు స్వర్గీయ శ్రీనివాసరావు పేర రు 2000 లతో నిధిఏర్పర్చారు: దానిపైవచ్చేవడ్డీని ప్రతిసంవత్సరం ... దయ రాజుర పాఠశాలలో 10తరగతిలో ఉత్తములుగానెగ్గిన ఇద్దరు విద్యార్థులకు ఉపకారవేతనం యిచ్చే ఏర్పాటుచేశారు.

ఆ పసివాడికి ఎం. బి. బి. ఎస్. చదువాలని కోరికవుండేదట. పెద్దయినతర్వాత నా స్థితులెట్లా వుంటాయోనని, సన్నాటి నుంచే చదువుకు డబ్బుకూడబెట్టడం మొదలుపెట్టాడట. రెండువేలు కూడింది. కాని పాపం ఆ కోర్కె తీరనేలేదు. 9 తరగతి చదువుతూ, గత సంవత్సరం ఫిబ్రవరిలో ఏదోజబ్బుచేసి చనిపోయాడు. ఆ అబ్బాయి తల్లిదండ్రులు ఆ డబ్బును పాఠశాలకు ... ఈ నిధి వినియోగించదలచారు. అదే ఆ పసివానికి ఆత్మశాంతి.

కౌన్సిల్ రద్దు

(2వ పేజీకొరవ)

యొక్కువ మెజారిటీ వుండటమే అందుకు కారణంగా వున్నది, ఎక్కడైనా ప్రజాస్వామ్యం సరిగా పనిచెయ్యాలంటే గట్టి ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో అట్టి ప్రతిపక్షం లేని సందర్భ కలుగుతున్న నష్టాలు అందరికీ తెలిసినవే. అందుచేత విధాన పరిషత్తును రద్దుచెయ్యటం వలన రాష్ట్ర ప్రజలకు లాభానికి బదులు నష్టమే కలుగుతుంది. ఉపయోగకరమైన ఒకసంస్థ నిర్మాణంలో లోపాలున్నప్పుడు ఆ లోపాలను సరిదిద్దుకోవచ్చు. కాని సంస్థనే రద్దుచెయ్యవలసిన అవసరంలేదు.

బోగోలు గ్రామపంచాయితీ కార్యాలయము

వేలము ప్రకటన

అర్. ఒ. సి. నెం. 12/83 తేది 8-2-83

నెల్లూరుజిల్లా కావలి తాలూకా, బోగోలు గ్రామపంచాయితీకి చెందిన ఈ క్రింది హక్కులను తేది 2-3-1983 బుధవారము మధ్యాహ్నము 2 గంటల నుండి బోగోలు గ్రామపంచాయితీ కార్యాలయమువద్ద పంచాయితి కార్యనిర్వహణాధికారిచే గానీ లేక వారి అనుమతిపొందిన వారిచేగానీ బహిరంగముగా వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచినవారు వాటికి ఎదురుగా చూపబడిన స్థిరాస్తి సర్టిఫికేటు (సాల్వెన్సీ) కావలి తహసిల్‌దారు వారి వద్దనుండి తీసుకొని పంచాయితీకి దాఖలు చేసి ధరావత్తును చెల్లించి పాటలో పాల్గొనవలయును. వేలము షరతులు మరియు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం- పాట వివరము	కాల పరిమితి	దాఖలుచేయ వలసిన స్థిరాస్తి సర్టిఫికేటు	చెల్లించ వలసిన దరావత్తు
1. 1983-84 సంవత్సరము రైట్లు మరియు అప్పాంటునుండు రుసుములు వసూలుచేసుకొను హక్కు	1-4-83 నుండి 31-3-84 వరకు	15000/-	1000/-
2. కూరగాయల మార్కెట్టునందు పడమర ప్రక్కన కట్టబడియున్న 1, 2, 3, 4, 5, 6 (ఆరుకొట్లు) దక్షిణం నుండి ఉత్తరమునకు అంగళ్లు పెట్టుకొను హక్కు (నెలసరి బాడుగకు)	డిటో	1000/-	100/- కొట్టు 1-కి
3. పాత దినపత్రికలు	—	—	25/-
4. P W S. భూమి 1393వ భవనికి వ్యవసాయము చేసుకొను హక్కు		—	200/-
5. 1982-83 సంవత్సరపు ఎరువు (దిబ్బను వేలము)		—	25/-

యం. రామయ్య
కార్యనిర్వహణాధికారి

DR. SARVEPALLI RADHAKRISHNAN
College of Commerce
Jawaharlal Road — NELLORE-524 003

Expert coaching by I. A. S. Main Examination Passed Candidates

A. P. P. S. C. Group II (A)
Classes from last-week of February 1983
Reserve your Seat today. Limited Seats only.

C. A. I. I. B.
PART I and PART II
Classes from 12-2-1983. Contact immediately.

M. Com., (Pre)
EMPLOYEES BATCH
Classes are running from 4-2-1983
Contact now and get your Seat.

Classes will commence from 1st week of March 83 for

B. Com., (Andhra University)

M. A. (Pre) Political Science

Material prepared by university staff is ready for correspondence course. 45 days Contact Programme starts before the Examinations.

Reserve your seat today.

P. KRISHNA MURTHY
M. Com., I.C.W.A.I. (Inter)
Director of Studies.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)